ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
14.11.2025
సంపుటి : 22
సంచిక : 53
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు



### అటవీ అధికారులకు డిప్యూటి సింఎం సూచన

**అమరావతి, (నినాదం):** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్య మంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ ప్రక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం ➤ 2వ పేజిలో..



## సిఐఐ సదస్సుకు
# విశాఖ ముస్తాబు

- 14, 15 తేదీల్లో రెండ్రోజులు పాటు సదస్సు
- తైవాన్ కంపెనీలతో రెండు కీలక ఒప్పందాలు
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు వెల్లడి



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖలో రెండురోజుల పాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సముద్రతీర నగరం విశాఖపట్టణం అందంగా ముస్తాబయ్యింది. 14,15 తేదీల్లో సిఐఐ సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ➤ మిగతా 2వలో..

## రెన్యూ పవర్ రూ.82 వేల కోట్లు పెట్టుబడులు
### సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. మంత్రి లోకేష్ ప్రకటించినట్లు ఇంథన రంగంలో రీన్యూ పవర్ సంస్థ భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విశాఖలో ఏపీ ప్రభుత్వంతో రీన్యూ పవర్ ➤ మిగతా 2వలో..

## విశాఖ సీఐఐ సదస్సుకు
# అన్ని ఏర్పాట్లు పూర్తి

- బాబు, లోకేశ్ కృషితో భారీగా పెట్టుబడులు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గత 5 ఏళ్ళ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. కూటమి పాలనతో రాష్ట్ర అభివృద్ధిలో నూతన అధ్యాయం మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ఊహించినదానికంటే ఎక్కువగా పెట్టుబడులు ➤ మిగతా 2వలో..

## విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు
# శంకుస్థాపన

### వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి



**విశాఖపట్నం,(నినాదం):** విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ ➤ మిగతా 2వలో..

## ఇళ్ల పథకంలో క్రెడిట్
# చోరీ స్కీమ్

- 18 నెలల కాలంలో ఒక్క గజం కేటాయింపు ఏదీ
- ఎక్స్ వేదికగా వైకాపా నేత జగన్ విమర్శలు



2

## అటవీశాఖ భూముల ఆక్రమణ

### పెద్దిరెడ్డిపై పవన్ ఆరోపణలతో హాట్ టాపిక్ - సర్వత్రా ఇదే అంశంపై చర్చ


**అమరావతి, (నినాదం):** అటవీశాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై డిప్యూటి సిఎ పవన్ కళ్యాణ్ చేసిన అటవీ భూ ఆక్రమణ ఇప్పుడు సంచలనంగా మారింది. సర్వత్రా ఇప్పుడు ఇదే అంశంపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గామారింది. అలాగే దీనిపై పెద్దిరెడ్డి తనయుడు, ఎంపి మిథున్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దీనిని రుజువు చేయాల న్నారు. శేషాచల అటవీ ప్రాంతంలో భూకబ్జాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన బహిరంగ ఆరో పణలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. జనసేన పార్టీ 'బిగ్ ఎక్స్‌పోజ్'గా ప్రచారం చేసిన ఈ విషయం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. పవన్ కళ్యాణ్ ఇటీవల తిరుపతి పర్యటన సంద ర్భంగా.. మంగళం



పేట అటవీ ప్రాంతంలోని అక్రమ ఆక్రమణలపై స్వయంగా పరిశీలన చేశారు. ఆయన ఏరియల్ వ్యూ వీడియోలు, మ్యాపింగ్‌లు, ఉపగ్రహ చిత్రాలతో కూడిన ఆధారాలను విడుదల చేశారు. ఈస్ట్ ఘాట్స్ పరిధిలోని ➤ మిగతా 2వలో..

## ఫరీదాబాద్ మాడ్యూల్‌లో
# మరో డాక్టర్

### కష్టంగా మారిన మృతుల గుర్తింపు ప్రక్రియ




2

## పెరుగుతున్న చలి తీవ్రత

- సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

**హైదరాబాద్/ఆదిలాబాద్, (నినాదం):** రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీ లుగా నమోదయింది. ఇక తిర్యాణి ➤ మిగతా 2వలో..



# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

*హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జా తీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావ రణం, భద్రతకు ఎటువంటి ధోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు.*


- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్ - ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, (నినాదం):** భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామి కవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవం తమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రా లు భారత దేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్య మంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచా రని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధి కారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్ష ణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ➤ మిగతా 2వలో..

## మంత్రి కొండా సురేఖ
# క్షమాపణలు

### పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహ రించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న ➤ మిగతా 2వలో..

## ఉగ్రకుట్రకు కేరాఫ్
# అల్ ఫలాహ్ వర్సిటీ

### విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17 - ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన

**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యా ప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది. మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో




సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీ నం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీల ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక ➤ మిగతా 2వలో..

## ఫరీదాబాద్ మాడ్యూల్‌లో మరో డాక్టర్

**న్యూఢిల్లీ, (నినాదం):** ఫరీదాబాద్ మాడ్యూల్‌కు సంబంధించి మరో డాక్టర్‌ను భద్రతా ధికారులు అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన కార్డియాలజిస్ట్ విద్యార్థి డాక్టర్ మహ్మద్ ఆరిఫ్‌ను కాన్పూరులో అదుపులోకి తీసుకున్నారు. ఇతడికి ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ నిత్యం టచ్‌లో ఉండినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు ఎర్రకోట ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే. గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' ఘటన రుజువు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. అందుకు ఎంతటి మూల్యమైనా చెల్లించాల్సిందే. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, హిందూ మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతేభారత్ బలమని చాటిచెప్పాలి. ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు కలసి రావాలి. అలాగే ఇస్లామిక్ ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి.

## విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైర్రెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

## పెరుగుతున్న చలి తీవ్రత

లో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ఁరాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత అధికారులతో గురువారం ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగా నూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

# సిఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రామికవృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్ఏ, క్రియేటివ్ సెన్సోర్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫికర్సర్ ఫి సింగిల్ క్రిస్టర్ క్యాతోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూలులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఈ అవగాహన ఒప్పందాలు స్వర్ణాంధ్రా విజన్ 2047 సాధించడంలో కీలక భూమిక పోషిస్తాయని... వికాసిత్ భారత్ వైపు నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖకు వచ్చిన తైవాన్ బృందం సీఎంతో భేటీ అయింది. తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని బృందం చంద్రబాబును కలిసింది. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని తైవాన్ బృందానికి సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయా లను కల్పిస్తున్నామన్నారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో-తైవాన్ ఇండస్ట్రియల్ పార్కును కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు సిద్ధమని సీఎంకు వెల్లడించింది.

**రెన్యూ పవర్ రూ.82 వేల కోట్లు పెట్టుబడులు**

గురువారం ఒప్పందం చేసుకుంది. రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రీన్యూ పవర్ సంస్థ ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రీన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రీన్యూ పవర్ ముందుకు వచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రీన్యూ పవర్ సంస్థ పెట్టుబడులు పెడుతోంది. ఒప్పందంలో భాగంగా 6 జీడబ్ల్యూ పీవీ ఇంగోట్-వేఫర్ ఎ÷-లాంట్, 2 జీడబ్ల్యూ పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 జీడబ్ల్యూ హైబ్రిడ్ ప్రాజెక్టులను రీన్యూ పవర్ ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధికి అవకాశం లభించనుంది. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రీన్యూ పవర్ అంగీకారం తెలిపింది. గత ప్రభుత్వంలో రాష్ట్రం వీడి వెళ్లిన కంపెనీలు తిరిగి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేష్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. లోకేష్ ట్వీట్ చేసిన ప్రకటనపై విశాఖలో సీఐఐ సమ్మిట్‌కు ముందు రీన్యూ పవర్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ అఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ అఘి తెలిపారు.

# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలి పాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడిం చాయి. మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదా ర్ధాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొ న్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమా రు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్ధాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తు న్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది.

ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷-లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷-లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది.

ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదీల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

# నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

### ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా - మరోమారు నితీశ్ సీఎం అయ్యేనా

పాట్నా: దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్ట్రాంరగ్ రూమ్ లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే.



243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహిం చగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగట్ బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు. తమ కూటమి మంచి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీ(యూ), బీజేపీతో సహా ఎన్డీయే (ఔఅం) కూటమిలోని ఐదు పార్టీలు బరిలో నిలిచాయి. జేడీ(యూ), బీజేపీలు 101 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇక ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్ఎల్) లిబరేషన్, ఇతర లెఫ్ట్ పార్టీలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు మహాగట్‌బంధన్‌గా (మహాకూటమి) ఏర్పడి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి.

## మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

హైదరా బాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ.ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

## విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

వస్తున్నాయన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లోనే చంద్రబాబు, లోకేష్ కృషితో ఇప్పటి వరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, పెట్టుబడిదారుల్లో ఒక నమ్మకం, విశ్వాసం కలిగించారన్నారు. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గూగుల్ సంస్థ దేశంలోనే తొలిసారి డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారంటే ఇది రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. లోకేష్ శ్రమకు ఫలితంగా, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి లోకేష్ ది కీలక పాత్ర అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు. 14,15న జరగబోయే సీసీఐ పార్టనర్షిప్ సమ్మిట్ రాష్ట్ర రూపురేఖలు మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర జీడీపీని పెంచడంలో దోహదం చేస్తుందన్నారు. వేగంగా బిజినెస్ చేయాలనుకునే వారు ఏపీని గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారు. పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయ్యే విధంగా కాలానుగుణ కార్యాచరణ కూడా చేపడతామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు పరిశ్రమలకు భూములిస్తుంటే వైసీపీ దుర్మార్గపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారి హయాంలో అన్ని భూ కబ్జాలు.. భూదోపిడీలే అంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే అప్పుడు పారిపోయిన కంపెనీలు తిరిగి ఇప్పుడు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## ఇళ్ల పథకంలో క్రెడిట్ చోరీ స్కీమ్

**అమరావతి, (నినాదం):** ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ 'ఇళ్లన్నీ మేమే కట్టేశాం' అంటూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నా? అసలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, అన్నీ ఈ ప్రభుత్వమే చేసినట్టుగా పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్న చంద్రబాబు క్రెడిట్ చోరీ స్కీం చాలా హేయమని జగన్ ఆగ్రహించారు.మా హయాంలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచె÷-లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించాం. 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేయించి?కోవిడ్‌లాంటి మహమ్మారి ద్వారా తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను మా హయాంలోనే పూర్తిచేసినా, అన్నీ మీరే చేశారన్నట్టుగా మీరు చెప్పడమే కాకుండా, మీ ఎల్లోమీడియా ద్వారా ప్రచారం చేయించుకుని, ఆ క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్న మీ స్కీం చాలా హేయం అంటూ విమర్శలు గుప్పించారు.

## అటవీశాఖ భూముల ఆక్రమణ

రక్షిత అటవీ భూముల్లో సుమారు 76.74 ఎకరాల భూకబ్జా జరిగి నట్లు అందులో పేర్కొన్నారు. ఈ భూములు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించిన వని పవన్ కళ్యాణ్ తన 'ఎక్స్' ఖాతా పోస్టులో తెలిపారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించారు. రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమ నిర్మా ణాలు జరగడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ దానిపై దర్యాప్తు అవసరమని సూచించారు. ఇకపోతే అడవి మధ్యలో ఉన్న భూమి అటవీశాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వారస త్వంగా ఎలా వచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. భూమి ఎప్పుడు చేతులు మారిందో తెలుసుకోవాలని, దీనిలో ఎవరి పాత్ర ఎంతనే దానిపై నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు నియోజకవర్గం మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల చేతిలోని 104 ఎకరాల అటవీ భూములపై పవన్‌కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. మంగళంపేటలో సర్వే నంబర్లు 295, 296లో అసలు భూమి విస్తీర్ణం ఎంత, అది కాలానుగుణంగా ఎలా పెరిగిందనేది కీలకమైన అంశం. సర్వే నంబర్లు సబ్ డివిజన్ చేసి అటవీ భూములను ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా ఎలా జరిగిందనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. రక్షిత అటవీ భూముల్లో ఆస్తులు కబ్జా చేసి ఎస్టేట్‌లు నిర్మించిన వాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకెళ్లాలి. భూములు ఆక్రమించిన వారి వివరాలు అటవీశాఖ వెబ్‌సైట్‌లో పెట్టాలి. వారిపై కేసులు ఏ స్థితిలో ఉన్నాయనే వివరాలు ప్రజలకు తెలియాలన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి 2024 ఎన్నికల్లో అటవీ భూములపై అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం అందించారన్న విషయం నా దృష్టికి వచ్చింది. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. భూ రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 40.80 ఎకరాలు వారి ఆధీనంలో ఉంటే.. వెబ్‌ల్యాండ్‌లోకి వచ్చే సరికి 77.54 ఎకరాలుగా చూపారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది పరిశీలించాలన్నారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణపై విజిలెన్స్ నివేదిక ఎంతో కీలకం. పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించిన భూముల పూర్తి వివరాలు అందులో ఉన్నాయి. వాటిని ప్రాతిపదికగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUSHAIGUDA
SOP No.38 of 2025

Between:
Belpu Vasantha and 2 Others ...Petitioners
And
National Institute for Information Technology (NIIT) Ltd & Others ...(Respondent No.6)

To,
All Concerned. ...Respondent No.6

Please take notice that the above named Petitioner filed the petition U/s. 372 of Indian Succession Act to declare the Petitioners as successors and legal heirs of the deceased Late Belpu Harish Rao died on 30-09-2016. The case is posted on 02.12.2025, if anybody having any right or claim are directed to appear before the Hon'ble Court on that day at 10.30 a.m., either in person or through the Advocate, otherwise, the matter will be decided accordingly.

//BY THE ORDER OF THE HON'BLE COURT//

M/s. D.Mani Kumar, Advocates
G-1, CETS Apt.Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad-500 060.
Cell: 98480 81775
Email:manikumar.adv@gmail.com
(Counsel for the Plaintiff)


## BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా TANDUR బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 16.02.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:

Muthoot Finance Ltd
Elevated Ground Floor, Plot No : 6-2-60, Dhobigally Station Street, Opp Govt Hospital Tandur, Vikarabad District, Telangana State, Pin – 501141.
Phone No - 08411273950, 09188902292, 08138911715.
Email id : mgtan3499@muthootgroup.com

"ఏదైనా విచారణ ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


## CHANGE OF NAME

I, Velpula Ilaiah S/O Chambaiah, residing at H.No : 2-3/4, Machinapalli, Mandal Jammaikunta, have changed my name to Velpula Chandu Yadav, with effect from 13 th November 2025.Here after, I shall be known as Velpula Chandu Yadav

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT L.B.NAGAR
O.S. No.1298 of 2025

Between:
RepakaVenkateshulu Papaiah and others ...Plaintiffs
AND
The Tahasildar, GhatkesarMdl. and all concerned ...Defendants

To,
All Concerned

Please take notice that, the Plaintiffshave filed the above SUIT for declaration to declare them as legal heirs of late R. Lakshmi @ Rapaka Lakshmi Wo. Venkatesulu Papaiah Repaka @ R.P.Venkateshwarlu who died on 21-04-2025 in respect of suit schedule A and B properties and the same has been posted on 01-12-2025. If any person (s) having any objection or claims, they may appear on 01-12-2025 at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE 'A' PROPERTY
All that the open land vide plot No. 36, in Survey No. 756 (Sub Division Nos. 756/A, 756/AA.B, 756/AA, C, 756/AA, E and 756/AA.F admeasuring 159 Sq.Yds or 133 Sq.Mtrs, situated at Chowdariguda Village and GP, Ho: Korremul Village, Ghatkesar Mandal, RangaReddy District (presently Medchal - Malkajgiri District) and bounded by North: Neighbor's Land, South :Plot No. 35, East: 30' wide road,West: Plot No. 30

SCHEDULE 'B' PROPERTY
All that the open land vide plot No. 35 Northern part, in Survey No. 756 (Sub Division Nos.756/A,756/AA.B, 756/AA, C, 756/AA,E and 756/AA,F admeasuring 100 Sq.Yds or 83.6 Sq.Mts, situated at Chowdariguda Village and GP, H/o. Korremul Village, GhatkesarMandal, Ranga Reddy Dist (presently Medchal-Malkajgiri District), and bounded by :North: Plot No. 36, South: Plot No. 35 (Southern Part) East:30' wide road,West: Plot No. 31

B/ By order of the court
B. GIRIDHAR REDDY
NALLAGATI RAMBABU
Advocates
H No. 7-4-9/23/24, Yashodaranagar, Sagar Ring Road,Hyderabad - 500074
Cell : 9912399018
Email : bgreddy.llb@gmail.com


## ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్



మహేశ్వరం, నవంబర్ 13 ( నినాదం) : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ డిమాండ్ చేసిన రూ.75 వేలు లంచం ఏసీబీ అధికారులు రెడ్డిహ్యాండెడ్ పట్టుకున్న ఘటన ఆదిభట్ల మున్సిపాలిటీ లో చోటుచేసుకుంది. ... రూ.75 వేలు కు పెంచి ... డిమాండ్ చేయగా రూ.75 వేలు ఇవ్వడానికి ఒప్పందం జరిగింది. ... ఏసీబీ అధికారులు నిబ్బందితో కలిసి రెడ్హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల స్మారక దినోత్సవత్సంలో పాల్గొనాలి

హైదరాబాద్, నవంబర్ 13 ( నినాదం) : నవంబర్ 14న తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి, ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సిటీ పోలీస్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్ సీఎస్సీ) సంయుక్తంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపాయి. ... తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ... హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ హెచ్.సి.ఎస్.సి చైర్మన్ సజ్జనార్ ఆధ్వర్యంలో ... 10000 మంది విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడానికి ప్రతిజ్ఞ చేయనున్నారు. ... హెచ్.సి.ఎస్.సి ట్రాఫిక్ ఫోరం జాయింట్ సెక్రెటరీ, ఐపీఎ్ర బైరాఘ్ వి.రాజశేఖర్ రెడ్డి కోరారు.




## నాణ్యత ప్రమాణాలతో కల ధాన్యాన్ని
# వెంటనే కాంటాలు వేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ, నవంబర్ 13 (నినాదం): ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం మునుగోడు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు. ... ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ... పీఏసీఎస్ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రెటరీ సుఖేందర్, తదితరులు ఉన్నారు.

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: చిరునామా : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

### వేలం అమ్మకం నోటీసు సహిత ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, దిగువ తెలిపిన రుణ ఖాతాలలో బకాయిలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన దిగువ ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) 24 బై 7 కార్పొరేట్ సర్వీసెస్**, ఎఫ్.నెం.303, 3వ అంతస్తు, ది కాన్‌కోర్స్ బిల్డింగ్, అమీర్‌పేట్, హైదరాబాద్- 500016, తెలంగాణ. **2) ప్రతిమా సింగ్ జి1**, ఇం.నెం.6-1-339/4, పద్మారావు నగర్, హైదరాబాద్- 500025, తెలంగాణ. **3) సతీష్ సింగ్ జి1**, ఇం.నెం.6-1-339/4, పద్మారావు నగర్, హైదరాబాద్- 500025, తెలంగాణ. **రుణ ఖాతా నెం. 1368524, రావలసిన బకాయి మొత్తం: 23.06.2023 నాటికి రూ. 21,76,803.93 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల మూడు మరియు పైసలు తొంభై మూడు మాత్రమే)** మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/ వ్యయాలు. **సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారములు ఏవైనా ఉంటే వాటి వివరాలు: లేవు.**

**స్థిరాస్తుల వివరాలు:** పద్మారావునగర్ వద్ద గల 488.27 చ.గ.లలో 49 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1450 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ప్లింత్ ఏరియా కలిగియుండి మున్సిపల్ నెం.6-1-339/4 కలిగిన ఇంపీరియల్ రెసిడెన్సీగా కలిగిన భవనములోని (గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎంసిహెచ్ నెం.6-1-399/4 జి-1 కలిగిన ఫ్లాట్ సం.జి-1 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: పార్కింగ్ స్థలం, పడమర: ఫ్లాట్ నెం.జి-2.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేదీ & సమయం | బయానాకు ఆఖరి తేదీ & సమయం |
|---|---|---|---|---|
| Rs.49,91,625/- | Rs.4,99,162/- | Rs.1,00,000/- | 03.12.2025న ఉ. 11 గం.ల నుండి మ. 12.00 గం.ల వరకు | 02.12.2025న సా. 06.00 గం.ల వరకు |

**టెండర్-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు:**

1) 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న విధంగా ఆయా తేదీలలో వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్‌లో వేలం అమ్మకం ఉంటుంది. 2) ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా https://www.bankeauctions.com తో పేరు నమోదు చేసుకోవడం ద్వారా పొందవచ్చును) తమ బయానాను లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా దాఖలు చేయవచ్చును. బయానాను హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసి రిజర్వు ధరలోని 10% బయానాను ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను. వెబ్‌పోర్టల్‌లో బిడ్డరు రిజిస్ట్రేషన్ (ఒకసారి) తరువాత కాగోరు బిడ్డరు/కొనుగోలుదారు బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు ఆఖరి తేదీ & సమయం లోగా వెబ్‌పోర్టల్ నందు దిగువ డాక్యుమెంట్ల యొక్క కాపీలను అప్‌లోడ్ చేయవల్సిందిగా కోరబడుతున్నారు. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) ధృవీకరణ రుజువు/ చిరునామా రుజువు (కెవైసీ) అనగా ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలగునవి. ఇవి లేని బిడ్డు తిరస్కరించబడును. అనుబంధం-2 & 3 యొక్క స్కాన్ చేసిన కాపీ అప్‌లోడింగ్ (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును). తగువిధముగా పూర్తి చేసిన తరువాత సంతకం చేయవలెను. 3) ... [illegible] ... విజయవంతమైన బిడ్డర్ పైన తెలిపిన విధముగా పూర్తి బిడ్ మొత్తంలోని 25%ను చెల్లింపు చేయడంలో విఫలమైనట్లయితే, తరువాత విజయవంతమైన బిడ్డర్ అమ్మకమును పూర్తి చేయబడానికి పరిగణించబడతారు. 10) నిర్దేశించిన సమయంలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలము పొందిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారు పేరున అధీకృత అధికారి ద్వారా అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడును. 11) విజయవంతమైన కొనుగోలుదారు చట్టం ప్రకారం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్ కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి. 12) విజయవంతమైన బిడ్డర్ ప్రభుత్వ రంగ సంస్థ మరియు స్థానిక సంస్థలు, ప్రభుత్వానికి చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే వాటిని కూడా చెల్లించవలెను. 13) ఎటువంటి ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలో దేనినైనా మార్చుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో దేనినైనా మార్చుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకనే వేలమును నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు టెండరు లేదా ఏదేని బిడ్ లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 13.11.2025 — సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

HFS | Hiranandani Financial Services

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిర్మ టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

### స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) అనుబంధము-4

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "హెచ్ఎఫ్ఎస్" గా రెఫర్ చేయబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు) ప్రకారము రుణగ్రహీత(లు)/హామీదారు(లు)లను క్రింద నోటీసులో తెలిపిన రుణము మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనిచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత (లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద నిబంధలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒక వేళ జరిపినట్లయితే హెచ్ఎఫ్ఎస్ కు చెందిన మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1. | కస్టమర్ ఐడి 28535 క్రింద గల రుణ వివరములు రుణ ఖాతా నెం. 4375067101018046 & 4375067101008278 1. లోవరాజు వెల్డింగ్ వర్క్స్ (రుణగ్రహీత) 2. యెన్నేటి లోవ రాజు (సహ-రుణగ్రహీత) 3. సత్యవతి యెన్నేటి (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 నుండి 3 వరకు గల చిరునామా: ఇంటి నెం. 55/2, దబీర్‌పూర్, కె వి రంగారెడ్డి, తెలంగాణ - 50140. | టి.ఎస్. జిల్లా, తెలంగాణ, కె.వి. రంగారెడ్డి - 501401, బస్టాప్ దగ్గర (ఎఆర్ఓ మేడ్చల్), మేడ్చల్ మల్కాజ్‌గిరి, మేడ్చల్ మం॥, దబీల్‌పూర్ గ్రా॥ & గ్రామపంచాయతీ పరిధి గ్రామకంఠంలో ఉన్న 244.0 చ॥గ॥లు లేదా 203.984 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎ.సి.సి. 200 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఇంటి నెం. 3-55/2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12' వెడల్పు రోడ్డు - స్థలం ప్రకారం: 11 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: జి.పి. రోడ్డు - స్థలం ప్రకారం: 11 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: బొర్ల సర్వయ్య ఇల్లు - స్థలం ప్రకారం: పొరుగువారి ఆస్తి, పడమర: 18' వెడల్పు రోడ్డు, - స్థలం ప్రకారం: 18' వెడల్పు రోడ్డు. భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా కలిమిలేదా భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా శాశ్వతంగా బిగించబడి, దానిపై ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలన్నింటినీ కలిపి. | 22.08.2025 రూ. 21,53,439/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) | 11.11.2025. |

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 14.11.2025
సం/- హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179 యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

### డిమాండ్ నోటీసు

ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. ఎస్.ఓ. 3466(ఇ) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్-సెక్షన్ (1)లోని క్లాజ్ (ఎం) యొక్క సబ్-క్లాజ్ (4) క్రింద ఆర్థిక సంస్థ మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద నమోదైన కంపెనీగా నమోదిత కార్యాలయం: IV/470A (పాతది) w638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ- 680567 మరియు భారత దేశంలోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు (ఇకమీదట 'MAHOFIN'గా వ్యవహరించబడును) కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల యొక్క నిర్మాణం మరియు/లేదా కొనుగోలు కొరకు అడ్వాన్సింగ్ లోన్స్ వ్యాపారం చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ 2లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందియున్నారు మరియు SARFAESI చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్‌ను జారీ చేసినారు. కాని కొన్ని కారణాల వలన కొన్ని నోటీస్‌లు అందజేయబడలేదు. అందుకు అదనముగా దిగువ పేర్కొనబడిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం ఈ బహిరంగ నోటీస్ రూపములో సదరు రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఎల్ఎఎన్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | చిందం రేణుక, చిందం రమేష్ / MHL01090005217/ కరీం నగర్ | తెలంగాణ - 505445, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఉన్న మొత్తం ప్లాట్ ఏరియా 164.00 చ.గ.లు, ప్లింత్ ఏరియా 432.00 చ.అ.లు కలిగిన ఇంటి నెం. 3-53 ని కలిగి ఉన్న నివాస గృహం యావదాస్తి. తూర్పు-దుసరాజేశం ఖాళీ ప్రదేశం, పశ్చిమ-చిందం విశ్వనాథం ఇల్లు, దక్షిణ-చిందం లక్ష్మీనారాయణ ఇల్లు, ఉత్తరం- దారి | 15-10-2025 | 20-10-2025 & Rs.302671/- |
| 2 | గంగిపెల్లి లక్ష్మి, గంగిపెల్లి మొండయ్య /MLAP0109013897/ కరీంనగర్ | తెలంగాణ- 505524, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం, బోయినపల్లి వద్ద ఉన్న 406.56 చ.మీ.లకు సమానమైన 484.00 చ.గ.ల మొత్తం ఏరియా గల జిపి ఇం.నెం. 5-38 & 5-39 ని కలిగి ఉన్న ఖాళీ ప్రదేశంతో పాటు ఎసిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. తూర్పు- దుద్దకులరాజంబాద్ ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, పశ్చిమం- ఎరా నర్సయ్య ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం- రోడ్డు, ఉత్తరం: కొనుగోలుదారుల భూమి యొక్క ఖాళీ ప్రదేశం. | 15-10-2025 | 20-10-2025 & Rs.475279/- |
| 3 | చల్లా లావణ్య, కొండపల్లి ప్రకాష్ / MHL01090014179/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505301, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల, పెద్దూర్ వద్ద ఉన్న 311.21 చ.మీ.లకు సమానమైన 373.22 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాతో ఎంసి ఇం.నెం. 6-13/4 గల ఖాళీ ప్రదేశముతో పాటు ఎసిసి టిన్ షెడ్ రూఫ్ ఇల్లు యావదాస్తి. తూర్పు-18' రోడ్డు, పశ్చిమం-కదమంచి నరసయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణ తుపతిశ్రీను ఖాళీ ప్రదేశం, ఉత్తరం-గంథం దర్శరతహం ఇల్లు | 15-10-2025 | 20-10-2025 & Rs.410653/- |
| 4 | మాట్ల యేసుమణి, మాట్ల రక్షణ కుమార్, మాట్ల దేవయ్య /MLAP0109014130/ కరీంనగర్ | తెలంగాణ, పిన్- 505301, రాజన్న సిరిసిల్ల జిల్లా, కొనరావుపేట మండలం, నిమ్మపల్లి గ్రామం వద్ద ఉన్న 682.12 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఏరియాలో 100.46 చ.మీ.లకు సమానమైన అనగా 120.16 చ.గ.ల మొత్తం ఏరియా, జిపి ఇం.నం. 7-85లోని ఆర్‌సిసి రూఫ్ గృహం యావదాస్తి. తూర్పు- మట్ల సత్తవ్వ ఇల్లు ఖాళీ ప్రదేశం, పశ్చిమం- మాయల మోజేష్ ఇల్లు ఖాళీ ప్రదేశం, దక్షిణం- మాయల మోజేష్ ఇల్లు ఖాళీ ప్రదేశం, ఉత్తరం- సిసి రోడ్. | 15-10-2025 | 20-10-2025 & Rs.472860/- |
| 5 | లక్ష్మి అకుల, అకుల సతీష్ / MLAP0109013614/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505208, పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపాలిటీ, అల్తూరు గ్రామం వద్ద ఉన్న 915.43 చ.అ.ల టీఫ్లింత్ ఏరియా, మొత్తం 393.99 చ.గ.ల విస్తీర్ణము గల ఏరియా, ఎంసి ఇం.నెం. 11-3-325 లో ఖాళీ ప్రదేశముతో పాటు ఎసిసి టిన్‌షెడ్ రూఫ్ గృహం యావదాస్తి. తూర్పు-రోడ్డు, పశ్చిమం-కొమ్మురయ్య ఖాళీ ప్రదేశం & అదెపురాజయ్య ఇల్లు, దక్షిణం -ఎం కల్లా ఇల్లు & సాదులగోవిందు ఇల్లు, ఉత్తరం- రోడ్డు | 15-10-2025 | 20-10-2025 & Rs.478083/- |
| 6 | కోదం రాములు, కోదం పద్మ, మహమ్మద్ యూసుఫ్/ NHL01090015849/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505524, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం, దుంద్రపల్లి గ్రామం, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 541.89 చ.అ.లు, 202.34 చ.మీ.లకు సమానమైన మొత్తం 242.00 చ.గ.ల ఏరియా, జి.పి. ఇం.నెం. 2-49/2 లో ఖాళీ ప్రదేశముతో పాటు ఆర్‌సిసి రూఫ్ గృహం యావదాస్తి. తూర్పు-మండల మహిళా భవన్, పశ్చిమ-ఓపెన్ నిమ్మలఅంజయ్య స్థలం, దక్షిణం- నిమ్మలనర్సయ్య ఖాళీ ప్రదేశం, ఉత్తర- 20-0 అడుగుల వెడల్పు రోడ్డు | 15-10-2025 | 20-10-2025 & Rs.461908/- |
| 7 | బోరిగం లక్ష్మి, బోరిగం ప్రశాంత్ / MHL01090024329/ కరీంనగర్ | తెలంగాణ - 505209, పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం మల్యాపూర్ గ్రామంలో ఉన్న 5-3-137,138 నంబర్ గల టిన్ షెడ్ రూఫ్ ఇంటి విస్తీర్ణం 165.57 చదరపు గజాలు లేదా 138.44.32 చదరపు మీటర్లు గల యావదాస్తి. తూర్పు - రాపెల్లిమల్లయ్య ఇల్లు నం. 5-3-139,140, పశ్చిమం- పిట్టలమల్లమ్మ ఇల్లు, దక్షిణం- దాత యొక్క మిగిలిన ఖాళీ ప్రదేశం, ఉత్తరం-రోడ్డు | 15-10-2025 | 20-10-2025 & Rs.731625/- |
| 8 | కొండపల్లి స్వరూప, కొండపల్లి విశ్వపతి, కొండపల్లి మొండయ్య/ MHL01090021441/ కరీంనగర్ | తెలంగాణ- 505301, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మండలం, పెద్దూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 367లో 726 చదరపు గజాలు గల 6-58 నంబర్ గల గృహం యావదాస్తి. తూర్పు-కొండపల్లి దుర్గయ్య ఇల్లు, పశ్చిమం-సల్ల నర్సయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణం-కొండపల్లి దుర్గయ్య ఇల్లు, ఉత్తరం- రోడ్డు | 15-10-2025 | 20-10-2025 & Rs.511767/- |
| 9 | కాసర్ల గౌరి, గొట్టె నాలింగం/ MLAP0109038685/ కరీంనగర్ | తెలంగాణ- 505301, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల గ్రామం మరియు మండలం, పెద్దూర్ లొకాలిటీ వద్ద ఉన్న 219.27 చ.గ.ల విస్తీర్ణముతో ఇంటి డోర్ నెం. 1-11 గల యావదాస్తి. తూర్పు-9 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం- సూరవ్వ రాజి రెడ్డి ఖాళీ ప్రదేశం, దక్షిణం- జి. శ్రీహరి నారాయణ ఖాళీ ప్రదేశం, ఉత్తరం- జి. మధు మరియు జి. అశోక్ యొక్క ఇల్లు | 15-10-2025 | 20-10-2025 & Rs.724221/- |
| 10 | దొమ్మేటి వజ్రమ్మ, దొమ్మేటి వెంకటేష్/ MHL01090024093/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505302, కరీంనగర్, పి.ఓ. వేములవాడ, కరీంనగర్, నంది వాటర్ ప్లాంట్ సమీపాన, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్ మరియు మండలం, గాంధీ నగర్, 123.26 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 1 6 47 యావదాస్తి. తూర్పు- కాలువ, పశ్చిమం- కొరెం రాయలింగు ఇల్లు, దక్షిణం- దోమతి ఇల్లు, ఉత్తరం- 20 అడుగుల రోడ్డు | 16-10-2025 | 21-10-2025 & Rs.718932/- |
| 11 | చెల్పూరి రాజు, చెల్పూరి రాణిత, సంధ్య ముందవర్, కాటం లక్ష్మయ్య /NHL00720020426/ వరంగల్ | తెలంగాణ, పిన్- 506169, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం, గొల్ల బుద్ధారం గ్రామ పంచాయతీ, 144.44 చ.గ.లు లేదా 120.77 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 3-49 గల ఖాళీ ప్రదేశముతో పాటు ఆర్‌సిసి గృహం యావదాస్తి. తూర్పు- కందికట్ల భాస్కర్ ఇల్లు, పశ్చిమం- రంగు శ్రవణ్ ఇల్లు, దక్షిణం-సౌనావత్ లక్ష్మణ్ ఇల్లు, ఉత్తరం- ర & భ రోడ్డు. | 16-10-2025 | 21-10-2025 & Rs.983073/- |

ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పై, పైన చూపించిన విధముగా రావల్సిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా వారిని కోరుతూ పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. రావల్సిన పూర్తి బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనచో, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు. చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొనబడిన విధముగా ఇతర పద్ధతులలో నోటీసుల యొక్క సర్వీస్ కొరకు చర్యలు కూడా తీసుకొనబడినవి. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు నోటీస్ ప్రచురణ తేదికి ముందుగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు మరియు MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో తిరిగి చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీరు గమనించగలరు. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతుల రూపములో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 14/11/2025,, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

HFS | Hiranandani Financial Services

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిర్మ టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(అనుబంధం-4-ఎ, (రూల్ 8(6) మరియు 9(1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టగా వాటిని హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికముగా స్వాధీనము చేసుకోబడిందని, అది హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు దిగువ తెలిపిన విధంగా బకాయి ఉన్న మొత్తాన్ని రుణగ్రహీతల నుండి వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు ఆస్తి వివరములు క్రింద తెలుపబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు / రుణ ఖాతా నెం. / రావలసిన బకాయి మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ | వేలం తేదీ & సమయం / బయానా దాఖలుకు ఆఖరి తేదీ / ఆస్తి తనిఖీ తేది & సమయం | రిజర్వు ధర / ఆస్తి యొక్క బయానా / పెంపుదల విలువ |
|---|---|---|---|---|
| 1. | 1. శ్రీ ధన లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ 2. ఉటునూరి అరుణ్ కుమార్ 3. ధధాల స్పందన 4. శ్రీ ధనలక్ష్మి ఎలక్ట్రానిక్స్ అండ్ మొబైల్స్ | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి గాజులరామారం క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, జగత్‌గిరిగుట్ట, మైసమ్మ నగర్, అంజయ్య నగర్ వద్ద బ్లాక్-42, వార్డు నెం. 4 క్రింద కవర్‌చేయబడిన సర్వే నెం. 347లో 85.0 చ॥గ॥ల విస్తీర్ణములో 350 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఆర్‌సిసి) గల నివాస ఇంటి నెం. 42-511/ఎ/1, పిటిఐఎన్ నెం. 1151803473 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సురేష్ ఇల్లు, దక్షిణం: ఇంటి నెం. 42-511/6, తూర్పు: ఇంటి నెం. 42-518/ఎ, పడమర: బాల్‌రాజు ఇల్లు & రోడ్డు. | ఇ-వేలం తేదీ: 01 డిసెంబర్, 2025 (మ. 02.00 గం॥ల నుండి మ. 03.00 గం॥ల మధ్య) | రిజర్వు ధర: మొత్తం రూ. 43,22,130/- (రూపాయలు నలభై మూడు లక్షల ఇరవై రెండు వేల నూట ముప్పై మాత్రమే) |
| | 4375066101014814 | | కెవైసితో పాటు బయానా దాఖలుకు ఆఖరి తేదీ: 29 నవంబర్, 2025 | ఆస్తి యొక్క బయానా: రూ. 4,32,213/- (రూపాయలు నాలుగు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల పదమూడు మాత్రమే) |
| | 10/11/2025 నాటికి రూ. 40,41,148/- (రూపాయలు నలభై లక్షల నలభై ఒక్క వేల నూట నలభై ఎనిమిది మాత్రమే) మరియు వర్తించు తదుపరి వడ్డీ అదనము. | | ఆస్తి తనిఖీ తేదీ & సమయం: 28 నవంబర్, 2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 02.00 గం॥ల మధ్య | పెంపుదల విలువ: రూ. 43,221/- (రూపాయలు నలభై మూడు వేల రెండు వందల ఇరవై ఒక్కటి మాత్రమే) |

అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : (www.hfs.in) కు ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేది: 14.11.2025
సం/- అధీకృత అధికారి, హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:**

1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ పద్ధతి లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది.
2. ఆస్తి /అస్సెట్స్ వివరాలు ఇ-వేలం అమ్మకపు నోటీసులో తెలిపిన విధంగా పరిధి, కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు.
3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజానీకమునకు తమ బిడ్డను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్స్ యొక్క కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి /ఆస్తులు మరియు క్లెయిమ్లు /బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు/ తగిన శ్రద్ధ వహించాలని సూచించారు.
4. వేలం/బిడ్డింగ్ https://sarfaesi.auctiontieer.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానము" ద్వారా మాత్రమే నిర్వహించబడును. ...

[illegible]

ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేది: 14.11.2025
అధీకృత అధికారి, హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.08.2024 | డిమాండ్ నోటీసు తేది: 16.09.2025 |
|---|---|---|
| **(1) కంది విజయ లక్ష్మి భర్త నర్సింహా చారి,** వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ పౌల్ట్రీ ఫామ్, కిస్టాపూర్, జగదేవ్‌పూర్, నివాసం: ఇంటి నెం. 1-26/ఎ, అంగడి, కిస్టాపూర్, జగదేవ్‌పూర్ మం॥, చేబర్తి, మెదక్-502279, ఫోన్: 9000011840. **(2) కంది నర్సింహా చారి తండ్రి లక్ష్మయ్య,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ పౌల్ట్రీ ఫామ్, కిస్టాపూర్, జగదేవ్‌పూర్, నివాసం: ఇంటి నెం. 1-26/ఎ, అంగడి, కిస్టాపూర్, జగదేవ్‌పూర్ మం॥, చేబర్తి, మెదక్-502279, ఫోన్: 9908032144. **(3) రాయపోలు సుదర్శన్ తండ్రి యాదగిరి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ పౌల్ట్రీ ఫామ్, కిస్టాపూర్, జగదేవ్‌పూర్, నివాసం: ఇంటి నెం. 2-29, అంగడి, కిస్టాపూర్, మర్కూక్ మం॥, మెదక్-50227 ఫోన్:8106761395. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రుణము మొత్తం రూ. 16,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 21,92,325/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల తొంభై రెండు వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే |

**MALKATF2305160002 - స్థిరాస్తి యొక్క వివరణ:** సిద్దిపేట జిల్లా, మరూక్ మం॥, అంగడికిస్టాపూర్ గ్రా॥, నివాస ఏరియా, బ్లాక్ నెం. 1 వద్ద సర్వే నెం. 64/1/1/1/1/2/1 లో 1210 చ॥గ॥లు లేదా 1011.71 చ॥మీ॥ల విస్తీర్ణముతోని ఖాళీ భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** చెట్టిరెడ్డి మహేందర్ రెడ్డి భూమి, **దక్షిణం:** దాత భూమి (కంది నర్సింహా చారి), **తూర్పు:** కె. కిషోర్ భూమి, **పడమర:** అంగడి కిస్టాపూర్ నుండి గణేష్‌పల్లి రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 13.11.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: అంగడికిస్టాపూర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఆనంద లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

ఇ-మెయిల్ ఐడి: info@aanandalakshmi.com; Website: www.aanandalakshmi.com
CIN- L17121TG2013PLC086564, రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 91-40-27843333

### 30.09.2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము (రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30-09-2025 (ఆడిట్‌కానివి) | 30-06-2025 (ఆడిట్‌కానివి) | 30-09-2024 (ఆడిట్‌కానివి) | అర్థ సంవత్సరపు ముగింపు 30-09-2025 (ఆడిట్‌కానివి) | 30-09-2024 (ఆడిట్‌కానివి) | సంవత్సరపు ముగింపు 31-03-2025 (ఆడిట్‌అయినవి) |
|---|---|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 68.83 | 39.66 | 14.99 | 108.49 | 82.36 | 431.77 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్) | 44.01 | 14.05 | -18.19 | 58.06 | -9.31 | 338.34 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 44.01 | 14.05 | -18.19 | 58.06 | -9.31 | 338.34 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 44.01 | 14.05 | -18.19 | 58.06 | -9.31 | 338.34 |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగిఉంటాయి) | 44.01 | 14.05 | -18.19 | 58.06 | -9.31 | 338.34 |
| ఈక్విటీ వాటా మూలధనం | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 |
| రిజర్వులు (క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వు రీవాల్యూయేషన్ మినహాయించి) | | | | | | |
| ఒక షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) | | | | | | |
| బేసిక్: (రూ.) | 1.26 | 0.40 | -0.52 | 1.66 | -0.27 | 9.67 |
| డైల్యూటెడ్: (రూ.) | 0.47 | -6.31 | -0.65 | -5.84 | -0.40 | 8.82 |

**గమనికలు:**
పైన తెలిపిన త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.aanandalakshmi.com వద్ద కూడా లభ్యమగును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
ఆనందలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
దేవేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12.11.2025

నినాదం

శుక్రవారం | తెలంగాణ
14 నవంబర్ 2025
ninadam.in

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అందజేశారు. నగరంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ లో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు నిరంతరంగా అందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు.

## బోర్డు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
### -జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్



**నిజామాబాద్ (ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఇంటర్ విద్యా అధికారి డిచ్ పల్లిలో నీ మోడల్ జూనియర్ కళాశాల, కేజీబీవీ జూనియర్ కళాశాల, ఇందల్వాయి లోని కేజీబీవీ జూనియర్ కళాశాల, ఎస్టీ వెల్ఫేర్ జూనియర్ కళాశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బోధన, బోధనేతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధన ల ప్రకారం విద్యార్థుల అపార్ 10 నంబర్లను అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు విద్యార్థుల పరీక్ష ఫీజులను పనులు చేసిన తర్వాత ఎలాంటి తప్పులు సరిచే దానికి వీలు ఉండదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రిన్సిపాల్ బోధ నేతర సిబ్బంది కచ్చితంగా నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని డిఐఈవో హెచ్చరించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న నిర్వహణ అధ్యాపకులు, సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ప్రయోజకులుగా మారాలని విద్యార్థులకు ఉద్బోధించారు. కళాశాలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అటెండెన్స్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారానే నిర్వహణ చేయాలని అన్నారు. విద్యార్థులకు నవంబర్ నెలలోనే సిలబస్ పూర్తి చేసి ప్రయోగ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు గమనిస్తూ కళాశాలకు హాజరుకాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న వార్షిక పరీక్షలకు మంచి ఫలితాలను సాధించేందుకుగాను ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ చదువులో వెనుకబడిన విద్యార్థులు గుర్తించి అందరూ ఉత్తీర్ణులయ్యే విధంగా బోధన కొనసాగించాలని అన్నారు.


## బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ అందజేత



**కొత్తగూడెం, నవంబర్13(నినాదం):** "చైతన్యం (డ్రగ్స్) పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా నేడు జరిగే ర్యాలీలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు 3000 బిస్కెట్ ప్యాకెట్లు, ఐదువేల వాటర్ బాటిల్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, జూలూరుపాడు సిఐ (శ్రీలక్ష్మి), జూలూరుపాడు, చంద్రుగొండ ఎస్ఐలు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సీనియర్ సభ్యులు, కోనేరు ట్రస్ట్ చైర్మన్ పూర్ణచంద్రరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, షేక్ దస్తగిరి, ప్రవీణ్, సతీష్, సైమన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల దీక్షకు రాజకీయ పార్టీల మద్దతు





**మణుగూరు నవంబర్ 13 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఒక్కరోజు బీసీ సంఘాల ఒక్కరోజు ధర్మ పోరాట దీక్ష దద్దరిల్లిపోయింది. గురువారం మణుగూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష దద్దరిల్లింది. ఉదయం నుంచి బీసీ సంఘాల నేత లు దీక్షలాని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరా హార దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు బీసీల ధర్మపోరాట దీక్షకు కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ మాస్ (పంథా) పార్టీ కావు సం ఘం, మాల మహానాడు వంటి సంఘాలు మద్దతు ప్రకటించాయి. దీంతో బీసీల ధర్మ పోరాట దీక్షకు పెద్ద ఎత్తున కుల సంఘా లు రాజకీయ పార్టీల నుంచి సంపూర్ణ మద్దతు రావడంతో ఈ ధర్మ పోరాట దీక్ష దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు సోమేశ్వర్ గౌడ్, సాంబయ్య మాట్లాడుతూ బీసీలకు విద్యా, వైద్య రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ పెంచి, పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరంకాపు సంఘం నాయకులు వలస వెంకట రామారావు గౌడ్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా సుమారు 60 శాతం ఉన్నందున వారికి 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగం ఉపాధి మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించడం న్యాయబద్ధం మనిషాని సందర్భంగా పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ చట్టం చేసి దానిని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరచాలని వారు పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేయడంతో బీసీ రిజర్వేషన్ వెనకబడి పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు భారత రాజ్యాంగంలో అగ్రకులాల వాళ్ళు ఎస్ టి ఎస్ సి రిజర్వేషన్లు కల్పిస్తూ వారికి రాజ్యాంగంలో చట్ట సవరణ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. నేటి సమాజంలో 60 శాతం ఉన్న బీసీ సంఘాల కుచట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తేనే రాజ్యాంగంలో ఈ బీసీ కులాలకు న్యాయం జరిగే అవకాశం ఉందని వారి పేర్కొన్నారు. ఈ బీసీ సంఘాల్లో సుమారు 29 కుల సంఘాలతో మిళితమై ఉందని అటువంటి బీసీ సంఘాన్ని నిర్లక్ష్యం చేయడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుం దని వారు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మెజారిటీ ప్రజల అభిప్రాయమే రాజ్యాం గంలో చట్టంగా పరిగణించబడుతుందని వారు పేర్కొన్నారు. కానీ నేటి సమా జంలో బీసీ సంఘాల మెజారిటీ 60 శాతం ఉన్నప్పటికిని వారికి రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడుదొంగలుగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వాలు కన్ను తెరిసిబీసీలకు న్యాయం జరిగే విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని వారి సందర్భంగా పేర్కొన్నారు. ఈ ధర్మ పోరాట దీక్షలో బీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు కుల సంఘ నాయ కులు కి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్**

**టిసిఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 13(నినాదం):** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్న మెంటుకు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట వెయ్యడమే టిసిఏ లక్ష్యం**

2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలం గాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయడం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్‌సిఏ చేసిన అవినీతి మనందరికీ తెలి సిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజా యితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరి వారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30, 35 సంవత్స రాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు... టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది.

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 8 మందికి జైలు శిక్ష



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ 21 మందిలో 13 మందికి జరిమానా విధించగా, 8 మందికి జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ తెలిపారు. మద్యం తాగి పట్టుబడ్డ వారిని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనం తరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ఎదుట హాజరుపరచగా 13 మందికి ఒక్కొక్కరికి 10, 000/- చొప్పున మొత్తం 1,30,000/- జరిమానా విధించగా 8 మందికి జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపారు. వారిలో మందముల నాగరాజు, ఐలా సుదీర్ కుమార్, మరోటి బస్వంత్, దూలండి దినేష్, గుర్రాల గంగాధర్, చవాన్ ప్రకాష్ లకు ఏడు రోజులు జైలు శిక్ష విధించారు. అలాగే బస్వారాజ్ కేంద్రీ 5 రోజులు, తులిసాకు ఓబుళరెడ్డి ప్రసాద్ 4 రోజులు జైలు శిక్ష విధించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

### ప్రభుత్వ సలహాదారులు
# సుదర్శన్ రెడ్డికి ఘన స్వాగతం
### -నగరంలో భారీ ర్యాలీ



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు గా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు రావడంతో జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం ఇందల్వాయి టోల్ గేట్ నుంచి నిజామాబాద్ పాత కలెక్టరేట్ గ్రౌండ్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం పాత కలెక్టరేట్ మైదానంలో భారీ స్వాగత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుంచి క్యాబినెట్ హోదాతో ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన సుదర్శన్ రెడ్డి జిల్లా నుంచి ఆయనే మంత్రి అని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్ జిల్లాకు రావడంతో ఆయనకు స్వాగత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీ తెప్పించిన ఘనత సుదర్శన్ రెడ్డి చొరవతో వచ్చిందన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు దండుకుందన్నారు. సోనియా మహా దేవత లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు, ఇచ్చేది కాదని, 35ఏళ్ల కల ఇంజనీరింగ్ కళాశాల తీసుకొచ్చామన్నారు. కరీంనగర్ - నిజామాబాద్ టెంపుల్ కారిడార్ 360 కోట్ల రోడ్డు నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలో లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద పర్యాటక గెస్ట్ హౌజ్ కట్టబోతున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయ, విద్యా, వైద్యపరంగా ముందంజలో ఉంచబోతున్నామని, బోధన్ లో పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ఏర్పాటు చేయబోతున్నామ న్నారు. పనిచేసే వారికి గుర్తింపు కల్పిస్తామని, భవిష్యత్ లో రావాల్సిన నిధులు, ఫ్యాక్టరీలు జిల్లా కు రానున్నాయన్నారు. గత ప్రభుత్వం హయాంలో నేతలు ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లారన్నారు. 42% బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ నోరు మెదపడం లేదన్నారు. దేవుడు పేరు మీద ఓట్లు అడిగేవారికి భవిష్యత్ లో బుద్ధి చెప్పాలన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి సముచిత స్థానం కల్పిస్తుంది : ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్**

జిల్లాను మరింత అభివృద్ధి చేసే అవకాశం ముఖ్యమంత్రి సుదర్శన్ రెడ్డికి సలహాదారు నియమించడం ద్వారా మరింత సాధ్యమవుతుందని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ, పేద ప్రజల కోసం ఎన్నెన్నో పథకాలను తీసుకువచ్చిందన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పూర్తి చేశామని, కొత్త రేషన్ కార్డులు ఇచ్చి పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు.ప్రతి నియోజకవర్గానికి ఇంటర్రిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్ జిల్లా విద్యార్థుల కల ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం : సుదర్శన్ రెడ్డి**

పాఠశాలలో, ఆసుపత్రిలలో సౌకర్యాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చేపడుతున్నామని,పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నామన్నారు. నాపై పెట్టిన బాధ్యతతో పని చేసి జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. గత ప్రభుత్వం జిల్లాకు చేసిందేమి లేదని, ఆసియాలో రెండో నంబర్ షుగర్ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసిన ఘనత గత ప్రభుత్వందే అన్నారు. 200 కోట్ల నిజాం షుగర్ ఫ్యాక్టరీ బాకీలు కట్టినామని, వ్యవసాయపరంగా నిజామాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలో అభివృద్ధికి రూ.500కోట్లు మంజూరు చేశామన్నారు.

## ఇల్లు నిర్మాణం అడ్డుకుంటున్నారని డీపీవోకు పిర్యాదు

**భీమదేవరపల్లి నవంబర్ 13 (నినాదం):** గత ముప్పై ఏండ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలం ఇప్పుడు తమదని కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సట్ల రాజయ్య అనే వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు రాజయ్య తెలిసిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సట్ల రాజయ్య అదే గ్రామానికి చెందిన కనుకమ్మ వద్ద 4గుంటల ఇంటి స్థలం కొనుగోలు చేసాడు. తనకు ఇల్లు లేకపోవడం తో కట్టుకునేందుకు సిద్దమవగా కనుకమ్మ సంబంధికులు గ్రామ పంచాయితీ ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్నారని వాపోయాడు. ఇదే విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామం మధ్యలో ఉన్న భూమి తాను కొనుగోలు చేసినప్పుడు ఇండ్ల స్థలంగా ఉన్నదని, ఇప్పుడు వ్యవసాయ భూమిగా మారిందన్నారు. ఇండ్ల స్థలం అని రెవెన్యూ రికార్డులలో ఉన్న భూమి 2019లో రెవెన్యూ అధికారులు వ్యవసాయ పట్టా భూమిగా మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఉన్న 18గుంటల భూమిలో చాలావరకు ఇండ్లు ఉన్నాయని చెప్పారు. అలాంటిది వ్యవసాయ భూమి అని పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సదరు వ్యక్తులు అదే అదనుగా తమ వ్యవసాయ భూమి అని గ్రామం మధ్యలో ఉన్న స్థలంలో ఇండ్లు కూల్చివేస్తామని బెదిరింపులు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కాగా డీపీవో ఆదేశాలతో మండల పంచాయతీ అధికారి నాగరాజు ఇరు పక్షాలకు నోటీసులు అందించి గురువారం విచారణ చేపట్టారు. ఇరువురి వాంగ్మూలం తీసుకున్న అధికారులు నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపిస్తామని తెలిపారు.

# మండలంలో పర్యటించి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన





**పాలేరు నవంబర్.13.( నినాదం):** రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించి మంగాపురం తండ గ్రామంలో 30లక్షలతో, బుద్ధారం గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. మంగాపురం గ్రామంలో 30 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసుకున్నామని, గత 20 నెలల కాలంలో 57 లక్షలతో మంగాపురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని మంత్రి తెలిపారు. మంగాపురం నుంచి నాచేపల్లి వరకు 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రావి గూడెం నుండి మంగాపురం తండా వరకు 2 కోట్ల 22 లక్షలతో బీటీ రోడ్డు పనులు పూర్తి చేసామని అన్నారు. గ్రామంలో 7 లక్షల రూపాయలతో అంగన్వాడి భవనం నిర్మించామని, 22 నెలల కాలంలో మంగాపురం తండా అభివృద్ధికి 7 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామంలో 26 లక్షల రూపాయల తో సిసి రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి గంద్రాయి బీటీ రోడ్డు పైన 7 కోట్ల రూపాయ లతో బ్రిడ్జి నిర్మాణా నికి టెండర్లు పూర్తి చేసామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామానికి గత 22 నెలల కాలంలో 12 కోట్ల 24 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని, రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ , రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.

**లబ్దిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి**

నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో 58 మంది లబ్దిదారులకు 20 లక్షల 29 వేల రూపాయల విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల ను మంత్రి అందజేసి మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం పెద్దపీట వేసి పని చేస్తున్నదని తెలిపారు. పేదప్రజలకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని అన్నారు. వైద్య రంగం పట్ల పేద ప్రజలకు అనేక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, పంచాయతీ రాజ్, డిసిఓ, హార్టికల్చర్, గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికిన గుండా బ్రహ్మం



**పాలేరు నవంబర్ 13(నినాదం):** నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్దిదారులకు ?20.29 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ప్రజాప్ర తినిధులు, అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర,రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఘన స్వాగతం పలికిన నవత ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండా బ్రహ్మం మైస శంకర్ చెట్టెం చెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు
### -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 13 (నినాదం) :** రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు చాలా నష్టపోయారని వారికి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, డైరెక్టర్లు పాలెపు కొండలు, భీమ్లానాయక్,రమాకాంత్ రెడ్డి,వెంకటాపూర్, ఎల్లికట్ట మాజీ సర్పంచులు రాజవర్ధన్ రెడ్డి,రాకేష్ శర్మ, నాయకులు విజయభాస్కర్,శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలితో మధుమేహాన్ని నివారించవచ్చు

**మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ మెడిసిన్ వైద్యులు డా.దత్తు రాజ్**




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** ప్రపంచ మధుమేహ దినోత్సవం నవంబర్ 14న జరుపుకునే మధుమేహం పై అవగాహన, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మధుమేహం ఇప్పుడు పెద్దవారికే కా కుండా యువతలో కూడా వేగంగా పెరుగుతోందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 20 ఏళ్ల లోపు 11 లక్షల మందికి పైగా పిల్లలు, యువకులు టైప్-1 మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. అలాగే 15- 19 ఏళ్ల వయసులో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం గత మూడు దశాబ్దాలలో రెండింతలు పెరిగింద న్నారు. మధుమేహానికి సూచించే ప్రధాన లక్షణాలు :అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, బరువు తగ్గడం, అలసట, గాయాలు ఆలస్యంగా మానడం, అధిక బరువు, కుటుంబ చరిత్ర, రక్తపోటు లేదా వ్యాయామం లేకపోవడం వంటి ప్రమాదకర అంశాలు ఉన్నవారు క్రమం తప్పకుండా రక్త చక్కెర పరీక్ష చేయించుకోవాలి.నివారణ, నిర్వహణకు ముఖ్యమైన చర్యలు : సమతుల్య ఆహారం, పిండి పదార్థాలు, కూరగాయలు, తేలిక ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవాలి. నిత్య వ్యాయామం రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యం మానేయాలి, ఒత్తిడి నియంత్రించాలి. వైద్యుల సూచనల ప్రకారం మందులు, పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలి.

**ఆరోగ్యకరమైన జీవనశైలితో మధుమేహాన్ని నివారిం చవచ్చు : మెడికవర్ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ డా.దత్తురాజ్**

మధుమేహం చిన్న వయసులోనే ఎక్కువగా కనిపించడం ఆందోళనకరం. ముందస్తు గుర్తింపు, క్రమమైన పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అను సరించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారిం చవచ్చని తెలిపారు. రోజువారీ చిన్న మార్పులు ఉదాహరణకు వ్యాయామం పెంచడం, ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడం రక్త చక్కెర నియంత్రణలో గణనీయమైన మెరుగుదల తీసుకువస్తాయి. మధుమేహం అవగాహన, ముందస్తు చర్యలు, ఆరోగ్యకరమైన జీవనశైలితో నివారించవచ్చన్నారు.

# సిఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

**14,15 తేదీల్లో రెండ్రోజులు పాటు సదస్సు**

**తైవాన్ కంపెనీలతో రెండు కీలక ఒప్పందాలు**

**ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు**



**విశాఖపట్నం,నవంబర్ 13(నినాదం):** విశాఖలో రెండురోజుల పాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సముద్రతీర నగరం విశాఖపట్టణం అందంగా ముస్తాబయ్యింది. 14,15 తేదీల్లో సిఐఐ సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధుల తో చర్చలు జరుపుతున్నారు. సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్ఏ, క్రియేటివ్ సెన్సోర్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫ్రికర్సర్ ఫ్రి సింగిల్ క్రిస్టర్ క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూలులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఈ అవగాహన ఒప్పందాలు స్వర్ణాంధ్రా విజన్ 2047 సాధించడంలో కీలక భూమిక పోషిస్తాయని... వికాసిత్ భారత్ వైపు నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖకు వచ్చిన తైవాన్ బృందం సీఎంతో భేటీ అయింది. తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని బృందం చంద్రబాబును కలిసింది. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని తైవాన్ బృందానికి సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో తైవాన్ ఇండస్ట్రియల్ పార్కును కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు సిద్ధమని సీఎంకు వెల్లడిరచింది.

# ఇళ్ల పథకంలో క్రెడిట్ చోరీ స్కీమ్

**18 నెలల కాలంలో ఒక్క గజం కేటాయింపు ఏదీ**


**ఎక్స్ వేదికగా వైకాపా నేత జగన్ విమర్శలు**



**నవంబర్ 13(నినాదం):** ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ విరీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ 'ఇళ్లన్నీ మేమే కట్టేశాం' అంటూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హాయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నా? అసలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏవిరీ చేయనట్టుగా, అన్నీ ఈ ప్రభుత్వమే చేసినట్టుగా పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్న చంద్రబాబు క్రెడిట్ చోరీ స్కీం చాలా హేయమని జగన్ ఆగ్రహించారు.మా హయాంలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచె÷%-%లలెమ్మలకు ఇచ్చి, వారి పేరువిరీదే రిజిస్ట్రేషన్ చేయించాం. 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేయించి?కోవిడ్‌లాంటి మహమ్మారి ద్వారా తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను మా హయాంలోనే పూర్తిచేసినా, అన్నీ విరీరే చేశారన్నట్టుగా విరీరు చెప్పడమే కాకుండా, విరీ ఎల్లోవిరీడియా ద్వారా ప్రచారం చేయించుకుని, ఆ క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్న విరీ స్కీం చాలా హేయం అంటూ విమర్శలు గుప్పించారు.

# విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

**వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి**




**విశాఖపట్నం,నవంబర్13(నినాదం):** విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూ షన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడు లు, వేలాది మందికి ఉద్యోగాలు లభించను న్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బ్కెర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నా రు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్ర ప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజర య్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బ్కెర్రెడ్డి వెల్లడిరచారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

## అటవీ భూముల ఆక్రమణ వ్యవహారం

**రుజువు చేయాలని ఎంపి మిథున్ సవాల్**




**చిత్తూరు,నవంబర్13(నినాదం):** అటవీభూముల ఆరోపణలపై ఎంపి మిథున్ రెడ్డి స్పందించారు. విషయమై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి మిథున్ రెడ్డి కౌంటర్ అటాక్ ఇచ్చారు. తాజాగా ఆయన పలు విషయాలలో పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మిథున్ రెడ్డి ఈ పోస్టులో పవన్ కళ్యాణ్‌ను నేరుగా సవాల్ విసిరారు. ఆయన చేసిన పోస్ట్ లో.. పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ.. మీరు ఆరోపణలు చేసి తర్వాత వెనక్కి తగ్గడంలో నిపుణులు. ఇదే పని మీరు ఎర్రచందనం విషయంలో కూడా చేశారు. ఇప్పుడు మీరు హెలికాప్టర్ నుంచి చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. మేము ఆ భూమిని 2000 సంవత్సరంలో చట్టబద్ధంగా కొనుగోలు చేశాం అని మిథున్ రెడ్డి తెలిపారు. అలాగే, మీరు చేసిన ఆరోపణలు నిరూపించండి. ఆధారాలు ఉంటే బయటపెట్టండి. లేకపోతే ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన హెచ్చరించారు.

## విజయవాడ నడిబొడ్డున దారుణం

**సూర్యారావు పేటలో భార్యను హత్య చేసిన భర్త**

**హంతకుడు విజయ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**




**విజయవాడ, నవంబర్ 13 (నినాదం):** విజయవాడలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యను కత్తితో నరికి హత్య చేసిన భర్త స్థానికులను భయాందోళనలకు గురి చేశాడు. ఈ సంఘటన గురువారం ఉదయం సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. హత్యకు గురైన మహిళ సరస్వతీగా గుర్తించారు. ఆమె భర్త విజయ్ తో గత కొంతకాలంగా దాంపత్య జీవితం సజావుగా సాగడం లేదు. తరచూ చిన్నచిన్న విషయాలపై ఇద్దరి మధ్య వాగ్వాదాలు జరుగుతున్నాయని, ఇటీవల వీరిద్దరూ విడివిడిగా నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం విజయ్ కోపంతో భార్య ఉన్న చోటుకు వెళ్లి, కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఈ ఘటనలో సరస్వతీ అక్కడికక్కడే మృతిచెందింది. హత్య అనంతరం కూడా విజయ్ కత్తితో వీరంగం సృష్టించాడని, స్థానికులు భయంతో దగ్గరికి రాలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఎవరైనా దగ్గరికి వస్తే చంపేస్తా అంటూ విజయ్ కేకలు వేయడంతో ప్రాంతం మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తరువాత సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సూర్యారావు పేట పోలీసులు నిందితుడు విజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న వ్యక్తిగత విభేదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అటవీశాఖ భూముల ఆక్రమణ

**పెద్దిరెడ్డిపై పవన్ ఆరోపణలతో హాట్ టాపిక్**

**సర్వత్రా ఇదే అంశంపై చర్చ**



**అమరావతి,నవంబర్13(నినాదం):** అటవీశాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై డిప్యూటి సిఎ పవన్ కళ్యాణ్ చేసిన అటవీ భూ ఆక్రమణ ఇప్పుడు సంచలనంగా మారింది. సర్వత్రా ఇప్పుడు ఇదే అంశంపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గామారింది. అలాగే దీనిపై పెద్ది రెడ్డి తనయుడు, ఎంపి మిథున్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దీనిని రుజువు చేయాలన్నారు. శేషాచల అటవీ ప్రాంతంలో భూకబ్జాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన బహిరంగ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. జనసేన పార్టీ 'బిగ్ ఎక్స్‌పోజ్'గా ప్రచారం చేసిన ఈ విషయం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. పవన్ కళ్యాణ్ ఇటీవల తిరుపతి పర్యటన సందర్భంగా.. మంగళంపేట అటవీ ప్రాంతంలోని అక్రమ ఆక్రమణలపై స్వయంగా పరిశీలన చేశారు. ఆయన ఏరియల్ వ్యూ వీడియోలు, మ్యాపింగ్‌లు, ఉపగ్రహ చిత్రాలతో కూడిన ఆధారాలను విడుదల చేశారు. ఈస్ట్ ఘాట్స్ పరిధిలోని రక్షిత అటవీ భూముల్లో సుమారు 76.74 ఎకరాల భూకబ్జా జరిగినట్లు అందులో పేర్కొన్నారు. ఈ భూములు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించినవని పవన్ కళ్యాణ్ తన 'ఎక్స్' ఖాతా పోస్టులో తెలిపారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించారు. రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరగడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ దానిపై దర్యాప్తు అవసరమని సూచించారు. ఇకపోతే అడవి మధ్యలో ఉన్న భూమి అటవీశాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వారసత్వంగా ఎలా వచ్చిందనీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. భూమి ఎప్పుడు చేతులు మారిందో తెలుసుకోవాలని, దీనిలో ఎవరి పాత్ర ఎంతనే దానిపై నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు నియోజకవర్గం మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల చేతిలోని 104 ఎకరాల అటవీ భూములపై పవన్‌కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. మంగళంపేటలో సర్వే నంబర్లు 295, 296లో అసలు భూమి విస్తీర్ణం ఎంత, అది కాలానుగుణంగా ఎలా పెరిగిందనేది కీలకమైన అంశం. సర్వే నంబర్లు సబ్ డివిజన్ చేసి అటవీ భూములను ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా ఎలా జరిగిందనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. రక్షిత అటవీ భూముల్లో ఆస్తులు కబ్జా చేసి ఎస్టేట్‌లు నిర్మించిన వాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకెళ్లాలి. భూములు ఆక్రమించిన వారి వివరాలు అటవీశాఖ వెబ్‌సైట్‌లో పెట్టాలి. వారిపై కేసులు ఏ స్థితిలో ఉన్నాయనే వివరాలు ప్రజలకు తెలియాలన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి 2024 ఎన్నికల్లో అటవీ భూములపై అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం అందించారన్న విషయం నా దృష్టికి వచ్చింది. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. భూ రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 40.80 ఎకరాలు వారి ఆధీనంలో ఉంటే.. వెబ్‌ల్యాండ్‌లోకి వచ్చే సరికి 77.54 ఎకరాలుగా చూపారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది పరిశీలించాలన్నారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణపై విజిలెన్స్ నివేదిక ఎంతో కీలకం. పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించిన భూముల పూర్తి వివరాలు అందులో ఉన్నాయి. వాటిని ప్రాతిపదికగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు



**అమరావతి,నవంబర్13(నినాదం):** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్య మంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ ప్రక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత అధికారులతో గురువారం ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగా నూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ మాలగౌడ పారగౌడ పాటిల్ (రుణగ్రహీత), ఎ/పి - 1-78, బోడబండ్ల గ్రా॥, చిట్, బోడబండ్ల, రూరల్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 517416. రుణ నెం. KA/CHK/CHKD/A000000425. రుణ మంజూరు తేది: 04.29.2025 (నెల/తేదీ/సంవత్సరం), మంజూరు మొత్తం: 5,50,000/- (రూపాయలు ఐదు లక్షల యాభై వేలు మాత్రమే). | 05-11-2025 | 08-11-2025 రూ. 567909/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బెలగావి జిల్లా, కాగవాడ్ తాలూకా, శిరగుప్పి గ్రామ పంచాయతీ పరిధి వద్ద తూర్పు-పడమర: 14.36 చ॥మీ॥లు మరియు ఉత్తరం-దక్షిణం: 3.67 చ॥మీ॥లు, మొత్తం విస్తీర్ణము 52.640000 చ॥మీ॥లు, ఆర్‌డిపిఆర్ నెం. 150400103400102015, నివాస ఆస్తి జి.పి. నెం. 474/2ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మల్లప్ప రఘు ముంజె, ఉత్తరం: బోల్ రోడ్డు, దక్షిణం: మనోహర్ సిద్ధప్ప దూపదాలె. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 14/11/2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ బాబూరావు బిరుదు .....రుణగ్రహీత, 2. శ్రీ నాగేంద్రం బిరుదు, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 6-244, పౌల్ట్రీ ఫామ్ దగ్గర, తిమ్మాపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. రుణ నెం. AP/VWD/VJDA/A000000628. | 26-11-2024 & రూ. 3,95,282/- (రూపాయలు మూడు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల ఎనభై రెండు మాత్రమే) | 12-11-2025 రూ. 4,31,331/- | 11-11-2025 |
| | ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా నరసరావుపేట, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట, ఎడ్లపాడు మం॥, తిమ్మాపురం గ్రా॥, తిమ్మాపురం గ్రామ పంచాయతీ, సర్వే నెం. 310/ఎ వద్ద ఉన్న భూమి మరియు 48.44 చ॥గ॥లు లేదా 40.496 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణముతో కూడిన 250 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము డోర్ నెం. 6-233, అసెస్‌మెంట్ నెం. 1271, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - 27.3 అడుగులు, దక్షిణం: బిరుదు రవి కి చెందిన ఇల్లు -16 అడుగులు, పడమర: బిరుదు చంటి కి చెందిన ఇల్లు-27.3 అడుగులు, ఉత్తరం: రోడ్డు-16 అడుగులు. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 14138/2022 తేది: 22.11.2022, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట. | | | |
| 2 | 1. శ్రీ సైదయ్య బొప్పుడి ....రుణగ్రహీత 2. శ్రీమతి లక్ష్మి బొప్పుడి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 6-100, శావల్యపురం, ఇర్లపాడు, పొట్లూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522646. రుణ నెం. AP/VWD/VJDA/A000000366 | 02-11-2024 & రూ. 8,38,610/- (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల పది మాత్రమే) | 12-11-2025 రూ. 10,77,836/- | 10.11.2025 |
| | ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా నరసరావుపేట, సబ్ జిల్లా వినుకొండ, సావల్యాపురం మం॥, ఇర్లపాడు గ్రా॥, ఇర్లపాడు గ్రామ పంచాయతీ ఏరియా, పొట్లూరు శివారు, వద్ద 206.25 చ॥గ॥లు లేదా 172.44 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణముతో 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి దాబా ఇల్లు డోర్ నెం. 52, అసెస్‌మెంట్ నెం. 102, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బజారు - 38 అడుగులు, దక్షిణం: చింతల నాగయ్య ఆస్తి - 49.6 అడుగులు, పడమర: బిక్కి మహేశ్వర రావ్ ఆస్తి - 37 అడుగులు, ఉత్తరం: బొప్పుడి వెంకటరావ్ ఆస్తి- 49 అడుగులు. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1054/2022, తేది: 12-01-2022, ఎస్ఆర్ఓ నరసరావుపేట. | | | |
| 3 | 1. శ్రీమతి కోటేశ్వరి దేరంగుల భర్త శ్రీ కోటేశ్వర రావు ...రుణగ్రహీత, 2. శ్రీ నాగ దుర్గ దేరంగుల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 3-138, వార్డ్-3, ఉప్పరపాలెం, ఎడ్లపాడు, వంకాయలపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522233. రుణ నెం. AP/VWD/VJDA/A000000680. | 28-11-2024 & రూ. 5,97,248/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఏడు వేల రెండు వందల నలభై ఎనిమిది మాత్రమే) | 12-11-2025 రూ. 7,47,844/- | 08-11-2025 |
| | ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా నరసరావుపేట, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట, ఎడ్లపాడు మం॥, వంకాయలపాడు గ్రా॥, వంకాయలపాడు గ్రామ పంచాయతీ ఏరియా, 70 చ॥గ॥లు లేదా 58.27 చ॥మీ॥ల విస్తీర్ణములో భూమి మరియు 340 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో సగం పూర్తైన డి.నెం. 304/1, పాత డోర్ నెం. 4-198, కొత్త డోర్ నెం. 4-198/ఎ, అసెస్‌మెంట్ నెం. 798, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజారు - 10.6 అడుగులు, దక్షిణం: దేరంగుల వెంకటేశ్వర్లు - 60 అడుగులు, పడమర: దేరంగుల వెంకటేశ్వర్లు - 10.6 అడుగుల, ఉత్తరం: దేరంగుల రామ కృష్ణ కు చెందిన ఆస్తి - 60 అడుగులు. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1521/2023, తేది: 10.02.2023, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట. | | | |
| 4 | 1. శ్రీమతి తాళ్లూరి శ్రీ లక్ష్మి భర్త శ్రీ భాస్కరరావు దావల ...రుణగ్రహీత, 2. శ్రీ భాస్కరరావు దావల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 2-195, హైస్కూల్ దగ్గర, వంకాయలపాడు గ్రా॥, ఎడ్లపాడు మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522233. రుణ నెం. AP/VWD/VJDA/A000000504. | 24-12-2024 & రూ. 8,94,423/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై మూడు మాత్రమే) | 12-11-2025 రూ. 9,84,862/- | 08-11-2025 |
| | ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా నరసరావుపేట, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట, ఎడ్లపాడు మం॥, వంకాయలపాడు గ్రామ పంచాయతీ ఏరియా, వంకాయలపాడు గ్రా॥, డి.నెం. 194 వద్ద 96.8 చ॥గ॥లు లేదా 80.92 చ॥మీ॥ల విస్తీర్ణములో భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణముతో కూడాన ఆర్‌సిసి భవనము కొత్త డోర్ నెం. 2-195, అసెస్‌మెంట్ నెం. 397, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దేగల మరియమ్మ కు చెందిన ఇల్లు - 29 అడుగులు, దక్షిణం: తూర్లపాటి పద్మ కు చెందిన ఆస్తి - 30 అడుగులు, పడమర: పంచాయతీ బజారు, ఉత్తరం: కొండెపాగ యేలేసమ్మ కు చెందిన ఆస్తి - 30 అడుగులు. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
ప్రదేశం: విజయవాడ, తేది: 14-11-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

**అమరావతి,నవంబర్13(నినాదం):** సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని గత ఆగస్టు నెల నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకూ ఈ పథకానికైన ఖర్చును ఏపీఎస్ ఆర్టీసీకి చెల్లిస్తూ కూటమి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మహిళల జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది చంద్రబాబు సర్కార్. రెండున్నర నెలల్లో మహిళలకు టికెట్లు జారీ చేసిన మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్త్రీశక్తి పథకం కోసం ఆర్టీసీకి నిధులు విడుదల చేయడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ, అలాగే ఆర్టీసీ కార్మిక పరిషత్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు బ్యాక్ రాజకీయాలతో ప్రమాదం !

సంపాదకీయం

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలనీ చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్ది అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యూల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసుకునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదీల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

### విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17
### ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన




న్యూఢిల్లీ,నవంబర్13(నినాదం): ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్థాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్థాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷-లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷-లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ఎలాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదీల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలు చేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

## పేలిన కారులో ఉన్నది ఉమర్ నబీయే

### డీఎన్ఏతో పోల్చి చూసి గుర్తింపు.. పేలుడుకు ముందు అక్కడే తచ్చాడినట్లు వెల్లడి



న్యూఢిల్లీ,(నినాదం): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు.గత సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్ఏను ఆమె డీఎన్ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఏడాది జనవరిలో ఎర్ర కోట వద్ద డాక్టర్ ముజమ్మిల్ పలుసార్లు రెక్కీ నిర్వహించి నట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడు ఎర్ర కోటపై దాడి చేసేందుకు భారీ కుట్ర జరిగిందని, అందులో భాగంగానే ఈ రెక్కీ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఆ సమయంలో అక్కడ పటిష్టమైన పోలీసు పెట్రోలింగ్ ఉండడంతో వారి కుట్ర భగ్నమైందని చెప్పారు. బాబ్రీ మసీదు కూల్చివేత జరిగిన డిసెంబర్ 6న భారీ పేలుడుకు రెడ్ ఫోర్ట్ సమీపంలో పేలుడుకు గురైన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ నబీ కుట్ర పన్నినట్లు బుధవారం అధికార వర్గాలు వెల్లడించాయి. అంతర్రాష్ట్ర వైట్ కాలర్ జైషే మొహమ్మద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబం ధాలు ఉన్నాయన్న ఆరోపణపై అరెస్టయిన 8 మందిని పోలీసులు ప్రశ్నించగా ఈ సంచలన వివరాలు వెల్లడైనట్లు ఆ వర్గాలు చెప్పాయి. ఢిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడిం ది. ఫరీదాబాద్ పరిధిలోని ధౌజ్ గ్రామంలో 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సంస్థ హర్యానా రాజధానికి కేవలం 30 కి.మీ దూరంలోనే ఉంది. వైట్ కాలర్ టెర్రర్ నెట్వ ర్క్‌కు, రాడి కలైజ్డ్ నిపుణుల బృందం తలపెట్టిన ఒక మారణహోమానికి కేంద్ర బిందువుగా మారింది. పోలీసులు,ఇతర దర్యాప్తు బృందాలు పలువురు సిబ్బందిని ప్రశ్నిం చారు. డాక్టర్ ఉమర్ కాకుండా, ఉగ్ర దాడికి సహకరించారని అనుమానిస్తున్న, జైషే మహ్మద్‌తో సంబంధం ఉన్న అతని ఇద్దరు సహాయకులు డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహిన్ షాహిద్‌లు కూడా ఇదే విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. డాక్టర్ షకీల్‌ను అరెస్ట్ చేయడంతో తనను కూడా అరెస్ట్ చేస్తారన్న భయంతో ఉమర్ సోమ వారం కారు బాంబు పేలుడుకు పాల్పడినట్లు అనుమానిస్తున్నా రు. డాక్టర్ షాహిన్ కారు నుంచి రైఫిళ్లు, మందు గుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆరుగురిని యూని వర్సిటీ నుంచి అరెస్ట్ చేశారు. పేలుడు అనంతరం మరో డాక్టర్ నిసర్-ఉల్-హసన్ పరారీలో ఉన్నాడు. హసన్ ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. దేశ ద్రోహ కార్యకలాపాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై ఆయనను శ్రీ మహ రాజ హరి సింగ్ హాస్పిటల్ నుంచి జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ విధుల నుంచి తొలగించారు. అయితే ఇలాంటి రికార్డు ఉన్న వ్యక్తిని ఈ యూనివర్సిటీలో ఎలా నియమించారన్న విషయంపై అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి.

## బ్లాస్ట్‌కు ముందు మసీదుకు వెళ్లిన ఉమర్

### సిసి టివి కెమెరాల్లో దృశ్యాలు నమోదు

న్యూఢిల్లీ,నవంబర్13(నినాదం): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బ్లాస్ట్‌కు ముందు డాక్టర్ ఉమర్ నబీ ఓల్డ్ ఢిల్లీలోని ఓ మసీదును సందర్శించారు. తుర్క్‌మాన్‌గేట్ ఎదురుగా ఉన్న రాంలీలా మైదాన్ సమీపంలోని మసీదునుంచి ఉమర్ బయటకు వస్తున్న దృశ్యాలు అక్కడే ఉన్న నిఘా కెమెరాలో నిక్షిప్తమై ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో అతడు మసీదును సందర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 10 నిమిషాలపాటూ అక్కడే ఉన్నాడు. ఆ తర్వాత ఎర్రకోటవైపు వెళ్లినట్లుగా సమాచారం. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్ఏను ఆమె డీఎన్ఏతో సరిపోల్చారు.దీంతోకారులోలభించిన డీఎన్ఏఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.


## ఫరీదాబాద్ మాడ్యూల్‌లో మరో డాక్టర్

### కష్టంగా మారిన మృతుల గుర్తింపు ప్రక్రియ?

న్యూఢిల్లీ,నవంబర్13(నినాదం): ఫరీదాబాద్ మాడ్యూల్‌కు సంబంధించి మరో డాక్టర్‌ను భద్రతాధికారులు అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన కార్డియాలజిస్ట్ విద్యార్థి డాక్టర్ మహ్మద్ ఆరిఫ్‌ను కాన్పూరులో అదుపులోకి తీసుకున్నారు. ఇతడికి ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ నిత్యం టచ్‌లో ఉండినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు ఎర్రకోట ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే. గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' ఘటన రుజువు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. అందుకు ఎంతటి మూల్యమైనా చెల్లించాల్సిందే. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, హిందూ మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతేభారత్ బలమని చాటిచెప్పాలి. ఇస్లామిక్ ఉగ్ర వాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు కలసి రావాలి. అలాగే ఇస్లామిక్ ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి.

# పచ్చదనానికి ప్రతీకలు తెలంగాణ అడవులు

**అడవులు భూ ఉపరితలం మీద 30% వరకు విస్తరించి ఉన్నాయి. మానవాళికి తగిన ఆహార భద్రత ఆవాసాలు అందించడంలో వాతావరణాన్ని స్థిరీకరించడంలో జీవవైవిద్యాన్ని రక్షించడంలో అడవులు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయి. తెలంగాణ అడవులు పచ్చదనానికి ప్రతీకలు. తెలంగాణ అడవుల్లో అనేక రకాలైన జీవులకు మొక్కలకు కీటకాలకు అడవులు మంచి నివాస ప్రాంతాలుగా ఉన్నాయి. దాదాపుగా 1.6 బిలియన్ మంది ప్రజలు తమ జీవనోపాధి కోసం అడవులపై ఆధారపడి జీవిస్తున్నారు. అందులో దాదాపు 70 మిలియన్ మంది స్థానికంగా అడవుల్లోనే నివసిస్తున్నారు. అడవులు మానవజాతికి చాలా ఉపయోగకరమైనవి అవి మనకు అసంఖ్యాతమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నాయి. అంతేకాకుండా అడవులు ఆర్థిక వ్యవస్థను బలోపితం చేయడం గ్లోబల్ వార్మింగ్ ముప్పును తగ్గించడం నేల సారవంతాన్ని పరిరక్షించడం హాని కలిగించే వన్యప్రాణులను పరిరక్షించడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. పర్యావరణాన్ని కాలుష్యాన్ని నియంత్రించడం సక్రమంగా వర్షాలు కురిపించడం వల్ల కలిగే ప్రయోజనాల కోసం అడవులు చాలా ఉపయోగపడతాయి. తెలంగాణ రాష్ట్రంలో కనిపించే వృక్ష సంపద పొడి ఆకు రాల్చే అడవుల రకానికి చెందిన. టేకు వివిధ వృక్షజాతులు మిశ్రమంగా ఉన్నాయి. రాష్ట్రంలోని అడవులు వివిధ రకాలు వృక్షజాతులు జంతువులను కలిగి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 29,939 రకాల వృక్షజాతులు 365 రకాల పక్షిజాతులు, 103 రకాల క్షీరజాతులు, 28 రకాల సరిసృపాలు, 21 రకాల వివిధ జాతులు పెద్ద సంఖ్యలో సక చేరుక జాతులు ఉన్నాయి. రాష్ట్రంలో అంతరించిపోతున్న జాతుల్లో ముఖ్యమైనవి పులి, చిరుత పులి.**



రాష్ట్రంలోని అటవీ సంపద: తెలంగాణ రాష్ట్రం మొత్తం భౌగోళిక విస్తీర్ణం 1,12,077 చదరపు కిలోమీటర్లు. ఇందులో అటవీ విస్తీర్ణం 26,969.54 చదరపు కిలోమీటర్లు. ఇవి మొత్తం భూభాగంలో 24.05% గా ఉంది. మొత్తం అడవి విస్తీర్ణంలో అడవులు దాదాపు మూడింటి ఒక వంతు కేవలం 5జిల్లాల్లోని విస్తరించి ఉన్నా యి. ఐదు జిల్లాలు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కొమరం భీం, ఆసిఫాబాద్ ,జయశంకర్ భూపాల పల్లి, నాగర్ కర్నూలు జిల్లాలు. భారతదేశంలోని అటవీ విస్తీర్ణం ప్రకారం రాష్ట్ర అటవీ విస్తీర్ణ పరంగా 12వ స్థానంలో ఉంది. భారతదేశ తలసరి అటవీ వాటా 0.240 హెక్టార్లు కాగా తెలంగాణ రాష్ట్ర అటవీ వాటా0.82 ఎకరాలు. జాతీయ అటవీ విధానం 1952 ప్రకారం కనీస అటవీ విస్తీర్ణం 36% కంటే తక్కువగా ఉండకూడదు.

**తెలంగాణకు హరితహారం (టికే హెచ్ హెచ్):**

తెలంగాణకు హరితహారం అనేది రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన ఒక బృహత్తరమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం మొత్తంలోని భౌగోళిక ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 24 శాతం నుండి 33 శాతానికి చెట్లను పెంచాలని భావిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మూడంచల వ్యూహాన్ని అమలు చేస్తుంది. అవి ఒకటి రోడ్డు పక్కన బం జరు కొండవాలు ప్రాంతాలు ప్రభుత్వ సంస్థాగత ప్రాంగణాలు. హౌసింగ్ కాలనీలు గేటెడ్ కమ్యూ నిటీ భూములు వంటి గుర్తించిన అటవీ ప్రాంతాల వెలపల విస్తృతంగా మొక్కలను నాటి కార్యకర్తలు చేపట్టడం. గుర్తించినటువంటి అడుగుల లోపల పెద్ద మొత్తంలో మొక్కలు నాటి అటవీ సాంద్రతను పెంచడం మరియు అడవులలో సమగ్ర నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా అడవుల సహజ పునరుద్ధరణకు సహాయం చేయడం. హరితహార కార్యక్రమాన్ని అప్పటి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలో జులై 6, 2017 వ సంవత్సరంలో ప్రారంభించారు. ఈ కార్యక్ర మం ద్వారా రాష్ట్రంలో మొక్కలు అత్యధికంగా మొక్కలను పెంచడం తద్వారా రాష్ట్రాన్ని హరిత రాష్ట్రంగా( గ్రీనరీ స్టేట్) మార్చడం జరుగుతుం ది.2. ఇప్పటివరకు ఐదు సార్లు ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆరవ దశను జూన్ 2020 మెదక్ జిల్లా నుండి ప్రారంభం కాగా 2020బి 2021 నాటికి దాదాపుగా 3,346 లక్షల మొక్కలు నాటబడ్డాయి.మొక్కలు నాటే కార్యక్రమాన్ని వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టా రు. అటవీశాఖ, గ్రామీణ అభివృద్ధి, నీటిపారు దల, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎక్సైజ్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, మొదలైనటువంటి శాఖలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా భారీగా మొక్కలు నాటే కార్యకలాపాలను కొనసా గించడానికి అను బంధంగా ప్రజాప్రతి నిధులు ప్రభుత్వ ఉద్యోగులు పౌర సమాజానికి విరాళాలను స్వీకరించేందుకు తెలంగాణ హరితనిధి లేదా తెలంగాణ గ్రీన్ పన్నును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.


**హరితహారం పట్టణ అడుగులు:**

తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటడంతోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్న అడవులను అభి వృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రాంతాలు మరియు హెచ్ఎండిఏ పరిమితులు చుట్టుపక్కల నివసించే పౌరులకు గాలి నాణ్యతను మెరుగుపర చడానికి కృషి చేస్తుంది. మానవ కార్య కలాపాల ఆటంకార నుండి అడవి సరిహద్దుల పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇది పౌరులకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని కలిగిన జీవన విధానాన్ని ఇవ్వడమే కాకుండా తెలివైన శుభ్రమైన పచ్చదనం గల స్థిరమైన ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించగలరని భావిస్తున్నారు. ప్రభుత్వ విభాగాలు అయిన జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, టూరిజం అడవి పరిశ్రమలు వంటి ప్రభుత్వ బ్లాక్ లభివృద్ధికి మిషన్ మోడ్లో చేపడ తారు. హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న 108 అటవీ బ్లాకులు 1,60,000 660 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. వీటిలో 99 బ్లాకులు స్వతంత్రంగా ఉన్నాయి. మిగిలిన 89 బ్లాకులు 30 క్లస్టర్ గా ఉన్నాయి. మొత్తం 129 ( 99+ 30) స్థానాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.

**హరితహారపు అభివృద్ధి:**


పట్టణ హరితహారం ద్వారా 59 ఫారెస్ట్ బ్లాకులు క్లస్టర్లు నివాస ప్రాంతాలకు సమీపంలో వాటిని అర్బన్ ఫారెస్ట్ పార్కులుగా అభివృద్ధి చేస్తున్నారు. నివాసులకు లేదా ఆవాసలకు దూరంగా ఉన్న 70 భాగాలను ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ భాగాలుగా అభివృద్ధి చేసింది. హెచ్ఎండిఏ పరిమితుల్లోకి వచ్చే ఏడు వేరు వేరు జిల్లాలలో 129 ప్రాంతాల్లో 19 భాగాలు ఇప్పటికే అభివృద్ధి చేయబడ్డాయి. ఈ విధంగా తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్విరామంగా కొనసాగుతుంది . ఈ విధంగా అటవీ ఉత్పత్తులను అందంగా తీర్చిదిద్దడం ఆక్సిజన్ తో పాటు ఇతర పోషకాలను పునరుత్పత్తి చేయడంలో సహాయం చేస్తాయి. చాలా రకాల ఔషధమూలికలకు అడవులు జన్మస్థానాలు. అంతేకాకుండా వర్షాకాలంలో నేల పొలాలు కోత క్షీణతల నుండి అడవులు కాపాడతాయి. చెట్లు ప్రగతికి మెట్లు, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి, ఈరోజు మొక్కబి మన భవిష్యత్తుకు తూరుపు ముక్క. లాంటి నినాదాలతో పర్యావరణ పరిరక్షణ ఫలితంగా అడవుల విలువలను పెంచడం ద్వారా ఈ హరితహారం అనే గొప్ప కార్యక్రమం మానవ జాతి శ్రేయస్సుకు దోహదం చేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.

**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ,**
**ఎంసీజె (జర్నలిజం)**
**పిజిడిసిజే ( జర్నలిజం),**
**ఉస్మానియా యూనివర్సిటీ.**



### రోజువారీ సంపాదన..
# కష్టపడితే కూలి, కట్టేది ఫైన్!

'ప్రభుత్వ ఖజానా'కు సామాన్యుడి కానుక..
### సామాన్యుడి జీవన పోరాటంపై చలానాల భారం




రాష్ట్రవ్యాప్తంగా పోలీసుశాఖ విధించే చలానాలు ఇప్పుడు పేద, మధ్యతరగతి ప్రజలకు రోజువారీ ఖర్చులుగా మారిపోయాయి. కష్టపడి సంపాదించిన డబ్బుతో కడుపు నింపుకోవడం, ఇంటి అద్దె కట్టడం, పిల్లల చదువుల ఫీజులు చెల్లించడం... ఇవే పెద్ద భారంగా ఉన్న పరిస్థితుల్లో, తరచుగా పడుతున్న ఈ జరిమానాలు వారి ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఒక సామాన్య కూలీ రోజుకు కష్టపడితే వచ్చేది రూ. 600 లేదా రూ. 700. అలాంటి వ్యక్తి వారంలో ఒకటి రెండు రోజులు పోలీసు తనిఖీల్లో చిక్కి, రూ. 500 నుంచి రూ. 1000 వరకు ఫైన్లు కట్టాల్సి వస్తే, ఆ డబ్బులు వారి కుటుంబానికి తీరని నష్టం. ఇది కేవలం డబ్బు నష్టం కాదు, రెండు రోజుల శ్రమ వృధా అయినట్లు లెక్క. "కష్టపడేది మేము, కట్టేది ప్రభుత్వానికి" అనే భావనతో సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**'భద్రత' మాటున 'వసూళ్ల వేట'**

పోలీసులు చలానాలు విధించడం ట్రాఫిక్ నిబంధనల అమలు,రోడ్డు భద్రత కోసమే అని చెప్పినప్పటికీ, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న తీరు వేరేగా ఉంది. పగటి పూట కంటే, కూలీలు పని ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లే సాయంత్రం వేళల్లో, విచ్చలవిడిగా తనిఖీలు చేసి చలానాలు వేయడం చూస్తుంటే, దీని వెనుక ఉన్న ముఖ్య లక్ష్యం ఆదాయ వసూలే తప్ప, కేవలం భద్రత కాదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజలకు నిబంధనల గురిం చి అవగాహన కల్పించడం కంటే, ఎక్కడ దొరుకుతారా అనికాపు కాయడంపైనే ఎక్కువ శ్రద్ధ పెట్టడం,ఈసందేహాలకు బలం చేకూరుస్తోంది.

**రోడ్లు గుంతలు..**
**సౌకర్యం 'సున్నా',శిక్ష 'వంద శాతం'**

సామాన్య ప్రజల ఆవేదనలో అత్యంత ప్రధానాంశం మౌలిక వసతుల లేమి. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు, పశువులు, పందులు తిరుగుతున్నా, వాటిని సరిచేయడానికి, నియంత్రించడానికి ప్రభుత్వం చూపని వేగం, చలానాలు వసూలు చేయడంలో మాత్రం కనిపిస్తోంది. సరైన పార్కింగ్ సౌకర్యం లేక రోడ్డుపై కొంతసేపు వాహనం ఆపితే ఫైన్ పడుతోంది. గుంతల రోడ్డుపై ప్రయాణిస్తూ, తప్పనిసరి పరిస్థితుల్లో నిబంధన ఉల్లంఘన జరిగితే, శిక్ష పడేదీ మాత్రం సామాన్యుడి జేబుకు. ప్రభుత్వం పన్నులు, బిల్లులు వసూలు చేయడంలో చూపే చురుకుదనాన్ని, ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో చూపడం లేదన్నది వాస్తవం.

**సామాన్యుడి 'కానుక' దేనికి చేరుతోంది?**

ట్రాఫిక్ నిబంధనల అమలు ద్వారా వస్తున్న ఈ భారీ ఆదాయం ఎక్కడికి చేరుతోంది? అన్నది సామాన్య ప్రజలు వేస్తున్న సూటి ప్రశ్న. చలానాల ద్వారా వసూలైన డబ్బును కనీసం రోడ్ల మరమ్మతులు, మెరుగైన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థలు, లేదా వాహనాల భద్రత కోసం వెచ్చించిన దాఖలాలు అంతగా కనిపించడం లేదు. ప్రభుత్వం ఈ నిధులను పారదర్శకంగా చూపించి, ఆ డబ్బును తిరిగి ప్రజా సౌకర్యాలకే వినియోగిస్తున్నట్లు నిరూపించగలిగితే, ప్రజలలో ఉన్న ఆగ్రహం, అపనమ్మకం కొంతవరకైనా తగ్గుతుంది. అలా చేయకపోవడం వల్లే, తమ కష్టం కేవలం ప్రభుత్వ ఖజానా లోటును పూడ్చడానికి మాత్రమే ఉపయోగపడుతుందనే భావన బలంగా నాటుకుపోతోంది. ఈ భారం పేదవాడిపైనే ఎందుకు పడాలి? అని ప్రశ్నిస్తున్నారు.

**గందరగోళం.. ఇది 'న్యాయం' చేయడమా?**
**లేక 'నష్టం' చేయడమా?**

ఈ మొత్తం వ్యవస్థలో సామాన్య పౌరుడు అంతుచిక్కని గందరగోళంలో కూరుకుపోతున్నాడు. నిత్యం ప్రమాదకరమైన రోడ్లు, అపరిష్కృత సమస్యలతో పోరాడుతూనే, నిబంధనలు పాటించాలనే ఒత్తిడిని, ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ పొందడం ముఖ్యమా? లేక చలానాలు కట్టడం వల్ల కడుపు నింపుకోలేని ఆర్థిక ప్రమాదం నుంచి కుటుంబానికి రక్షణ కల్పించడం ముఖ్యమా? అని అతడు ప్రశ్నించుకుంటున్నాడు. చట్టాన్ని అమలు చేయడంలో కఠినంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నప్పుడు, ఇది 'న్యాయం' అవుతుందా? లేక సామాన్యుడి జీవితానికి 'నష్టం' చేకూర్చడమే అవుతుందా? అనే ఈ చిక్కుముడికి సమాధానం దొరకనంత వరకు, సామాన్యుడి బతుకు బండి చలానాల భారం కింద నలిగిపోతూనే ఉంటుంది.

**వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషణ 9848559863**



# భాష : ప్రపంచీకరణ, స్థానికీకరణ, ప్రపంచస్థానికీకరణల సంబంధం

**సంక్షిప్తి:**
ఈ వ్యాస శీర్షికలోని ప్రపంచీకరణ అన్న మాటను గ్లోబలైజేషన్ అన్న అర్థంలోనూ, స్థానికీకరణ అన్నమాటను లోకలైజేషన్ అన్న అర్థంలోనూ, ప్రపంచస్థానికీకరణ అన్న మాటను గ్లోకలైజేషన్ అన్న అర్థంలోనూ వాడుతున్నాను. గ్లోబలైజేషన్, లోకలైజేషన్ అన్న రెండు మాటల సంకర పదం గ్లోకలైజేషన్. ఈ పదం విశ్వవ్యాప్తంగా అనేక రంగాలలో గత కొంత కాలంగా వాడుకలో ఉంది. ప్రపంచీకరణ, స్థానికీకరణల కలగలపు లక్షణాలు ప్రపంచ స్థానికీకరణలో ప్రతిబింబిస్తాయి. ప్రపంచంలోని ప్రతి దేశమూ, సమాజమూ దీనికి ఉదాహరణే! ప్రపంచీకరణ నేపథ్యంలో ఆయా సమాజాల అంతర–బాహిర వ్యవస్థలను నడిపిస్తున్న భాష లను ప్రత్యేకంగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. ఈ దృష్టికోణం నుంచి పైన పేర్కొన్న ప్రపంచ స్థానికీకరణను అవగాహనకు తెచ్చుకోవలసిన ఆవశ్యకతను ప్రస్తుత వ్యాసం వివరిస్తుంది.

**1. పరిచయం:**
మనిషి ఆలోచనా విధానాన్ని, దైనందిన జీవితాన్ని అమితంగా ప్రభావితం చేస్తున్న అనేకాంశాలకు మూలపాదుగా ఉన్న కాలంలో మనం ఉన్నాం. ప్రపంచ నాగరికతలు విలసిల్లిన కాలంనుంచీ ప్రపంచీకరణ ప్రక్రియ ఆరంభమయ్యిందని నిరూపించే ప్రయత్నం అంతర్జాతీయంగా జరుగుతున్నది. "వసుధైక కుటుంబ" భావన మనకు ఎప్పటినుంచో ఉందని చెబుతూ సమన్వయించే ప్రయత్నాలూ జరిగాయి. ప్రస్తుత పత్రంలో 1960 దశాబ్ది తరువాత ప్రపంచీకరణ ప్రక్రియను మాత్రమే – అందునా భాషల కోణంనుంచి మాత్రమే – పరిశీలించి ఆ వివరాలను తెలపడానికి పరిమితమవుతున్నాను.. 1960 తరువాతి కాలంలో విశ్వవ్యాప్త ఆర్థిక వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొనిరావడం అన్న ప్రధానమైన అంశంతో వెలుగుచూసిన ప్రపంచీకరణ. నిజానికి–1930 ప్రాంతంలో– మొదటిసారిగా ప్రపంచ వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో మార్పులకోసం ప్రతిపాదింపబడింది. మనిషి వ్యక్తిగత ప్రతిభను నిరూపించుకోవడంలోనూ/వినియోగించు–4 కోవడంలోనూ ఎదురయ్యే పరిధులను చెరిపివేసే లక్ష్యంతో వేళ్ళూనుకొన్న ప్రపంచీకరణ అన్న భావన 60, 70 దశకాలలో ఆర్థిక వ్యవస్థలలో మార్పులను తెచ్చే వృద్ధి సూత్రంగా సంకుచిత పరిధిలో స్థిరపడింది. ప్రపంచీకరణ = గ్లోబలైజేషన్, స్థానికీకరణ = లోకలైజేషన్, ప్రపంచస్థానికీకరణ = గ్లోకలైజేషన్ అన్నవి కేవలం తుల్యరూపాలు మాత్రమే కావు. కొన్ని సందర్భాలలో ఇవి భావనలు (concepts). ఇంకొన్ని సందర్భాలలో ఇవి అభివృద్ధి సూత్రాలు. చాలా వ్యవస్థలలో ఇవి వృద్ధి సిద్ధాంతాలు. అన్నిటినీ మించి–ఇవి అత్యంత వ్యాఖ్యానాపేక్షాలు. ఈ భావనల, సూత్రాల, సిద్ధాంతాల కోణంనుంచే మనం ప్రపంచ సమాజాలను, వాటి అంతర్విభాగాలను, వ్యవస్థను అర్థం చేసుకో వలసి ఉంటుంది. (ప్రపంచీకరణ ప్రక్రియ, దాని అనువర్తన నైజంవల్ల బహురూపాలలో దర్శనం ఇస్తుంది. దీని ద్వారా 60, 70, 80, 90 దశకాలలో మానవాళి పొందిన ఫలితాలకు 20వ శతాబ్ది చివరి దశకంలో– అంటే, 90వ దశకంలో పొందిన ఫలితాలకు గుర్తించదగిన వైరుధ్యం ఉంది. ఆశ్చర్యకరంగా – అప్పుడప్పుడే ఆయా సమాజాలలోని ప్రజలకు ఏర్పడిన కొత్త అనుభవాలు ప్రపంచీకరణ పట్ల అంతకుముందు తమకు ఉన్న భావాలను తారుమారు చేశాయి. ఫలితంగా భావాలలో, వేష–భాషలలో వైరుధ్యాలు ఏర్పడ్డాయి. ప్రపంచ దేశాలన్నిటా ప్రత్యేకంగా వేరుచేసి చూపించలేని ఒక ప్రత్యేక లోకం రూపుదిద్దుకొంది. ఈ కొత్త లోకంలో సర్వ విషయాలలోనూ ప్రపంచ స్థానికీకరణ ప్రతిఫలిస్తోంది. ఫలితంగా, ప్రపంచవ్యాప్తంగా సంవాద పద్ధతులలో విద్యా వ్యవస్థలలో సహజం అనిపించేలా జరుగుతున్న ఈ పెను మార్పుల కారణంగా, ప్రపంచభాషల స్థితి గతులు ఎలా మారుతున్నాయన్నది ప్రధానంగా చర్చించవలసిన విషయం. సమాజ ఉపరితల నిర్మాణంలోనూ, అంతరంగ నిర్మాణంలోనూ భాషలకు ఘనిష్ఠమైన సంబంధం ఉంది. ఈ నేపథ్యాల దృష్టికోణంనుంచి మన భాషలకు సంబంధించిన చర్చ మన సమాజాలలో జరిగిన దాఖలాలు తక్కువ.

**2. భాషల కోణంనుంచి ప్రపంచీకరణ, స్థానికీకరణ ప్రపంచస్థానికీకరణలను అర్థం చేసుకోవడం:**
ప్రపంచ దేశాలను మార్కెట్ కేంద్రీకృత వ్యవస్థగా చూడడం అన్నది– అభివృద్ధి చెందిన దేశాల దృష్టి కోణం. అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాల నకళ్ళుగా మారడానికి కావలసిన బహురూప వ్యవస్థలను రూపొందించుకోవడం అన్నది ఆశ్చర్యకరమైన నిజం. వీటి మధ్య తర్కసహమైన సేతువు నిర్మించడానికి కావలసిన కృషి ఒక క్రమ పద్ధతిలో వ్యవస్థాపరంగా ఇంకా మన సమాజాలలో ఏర్పడలేదు. మన ముందున్న తరాలకు లేని వస్తు సౌకర్యాలను మనం పొందగలుగుతున్నామేగాని, వాటి వెంటపడి వస్తున్న భావనల, సూత్రాల, సిద్ధాంతాల రహస్యాలను సంభావించలేకపోతున్నాం. ప్రపంచీకరణ లక్షణాలను ఆయా సమాజాలలోని ప్రజలు బాగా అవగా హనకు తెచ్చుకోలేదు. ఏక ధ్రువ ప్రపంచంగా కనిపిస్తున్న ప్రస్తుత ప్రపంచం లోని, భిన్న ధ్రువ లక్షణాలను జాగ్రత్తగా గమనించి భవిష్యత్తును దిద్ది తీర్చుకొంటున్న దేశాలు బహు తక్కువ. వీటన్నిటికీ భాషలతో సంబంధం ఉంది. పదే పదే మనం చెప్పుకొంటున్న అర్థికాభివృద్ధి, వస్తూత్పత్తి, పారిశ్రామికీకరణ మొదలైన వ్యవస్థలను పట్టి నడిపిస్తున్న జ్ఞానం వెలుగుచూస్తున్నది భాషల ద్వారానే! ఏఏ భాషల ద్వారా ప్రపంచం వీటిని సంభావించ గలు గుతున్నది? ఏఏ భాషలతో అది బాగా సంగమిస్తున్నది? లేదా ఏఏ భాషలను తనలో సంగమింపజేసుకొంటున్నది? అన్నది ఇక్కడ కీలకం. భాష–వ్యవహర్తల సంఖ్య అన్న అంశాల ఆధారంగా, నేడు ప్రపంచవ్యాప్తంగా 845 మిలియన్ల వ్యవహర్తలతో మాండరిన్ (చైనీస్) మొదటిస్థానంలో ఉంది. తరువాతి స్థానం స్పానిష్ ది ఈ భాషకు 329 మిలియన్ల వ్యవహర్తలు ఉన్నారు. ఇంగ్లీష్ 328 మిలియన్లమంది వ్యవహర్తలతో మూడోస్థానంలో ఉంది. అయితే, ప్రపంచ వ్యాప్తంగా మూడోవంతో ప్రజలకు రెండో ప్రధాన భాష హోదాతో ఇంగ్లిష్– ఎక్కువ దేశాలలో వాడుకలో ఉంది. ఇది ఆ భాషకు, ఆ భాష మొదటి భాషగా వాడు కలో ఉన్న దేశాలకు బాగా కలిసి వచ్చే అంశం.
ఈ విషయాన్ని ప్రపం చస్థాని కీకరణతో ముడిపెట్టి చూడండి – భావజాల వ్యాప్తికి భాషలను ఉపయోగించుకోదగ్గ కొత్త అంశాలు మన అనుభవంలోకి వస్తాయి. ఈ విషయాలను బహుకోణీయ దృష్టితో అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది.

**3. ప్రపంచీకరణ, స్థానికీకరణ – ప్రపంచస్థానికీకరణ భాషావ్యవ–హారంలో కలుగుతున్న మార్పులు:**
ప్రపంచ విద్యా రంగంలో మార్పులకు ఉద్దేశించిన అభివృద్ధి సూత్రం ఆర్థిక రంగాలను ప్రభావితం చేసే అంశంగా ఎదిగి ప్రపంచ ముఖ చిత్రాన్ని మార్చివేయడమన్నది ఆశ్చర్యకరమైన నిజం. ఆదాన ప్రదానాలకు భాషా శాస్త్రవేత్తలు ఇచ్చిన కారణాలను అధిగమించి భాషల వాడుకలో మార్పులు కలిగాయి. ఆవశ్యకతాపూరణం అన్న ఒక్క లక్షణాన్ని వర్తింపజేసుకొని విద్యా రంగం మొత్తంలో అనేక మార్పులు కలుగుతున్నాయి. ఫలితంగా–ప్రపంచంలోని ప్రజారంజక భాషే (popular language) బోధనాభాషగా స్థిరపడుతోంది. భాషా జ్ఞానాన్ని అందించే బోధనాంశాలు, సాంఘిక శాస్త్రాల జ్ఞానాన్ని అందించే బోధనాంశాలు, విజ్ఞాన/సాంకేతిక శాస్త్రాల జ్ఞానాన్ని అందించే బోధనాంశాలు... అన్నిటా ఈ ప్రజారంజక భాషే వేళ్ళూనుకొంటున్నది. ప్రజారంజక భాష (popular language) విషయంలో గుర్తించవలసిన విషయం ఏమంటే– సజాతీయ/భాషా కుటుంబాలలోని భాషల మధ్య వినిమయం చెదిరిపోవడం. పొరుగు భాషలతో సంగమం ఎక్కువ కావడం. స్థల, కాల అవధులను అధిగమించి తయారవుతున్న ఈ ప్రజారంజక భాషద్వారా వ్యక్తమవుతున్న సమ్మిశ్ర భాషా లక్షణాలను భాషా శాస్త్ర దృక్పథంతో అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. ఆయా భాషలలో కలుగుతున్న ఈ మార్పులను అధ్యయనంచేసి, వాటి వాడకంలో వస్తున్న నూతన పద్ధతులను క్రమబద్ధం చేయగలిగే వ్యవస్థలను ఏర్పాటు చేసుకోకపోతే, భవిష్యత్తులో భాషా కుటుంబ విభజన సూత్రాలను పునస్స మీక్షించుకోవలసిన అవసరం కలగవచ్చు.

**4. సంస్కరణలు విద్యారంగంతో ప్రారంభం కావాలి:**
అనేక స్థాయిలుగా విభజించుకొన్న మన విద్యా వ్యవస్థలకు ఉన్నట్టుగానే భాషలకుకూడా వృద్ధిసూచులు ఏర్పాటు చేసుకోవాలి. తమతమ వ్యక్తిగత దేశ వృద్ధి సూచులను ప్రభావితం చేయగలిగేవిగా భాషలను పరిగణించకపోతే వచ్చే అనర్థాలు అనంతం. అభివృద్ధి చెందిన దేశాలుగా మనం చెప్పు కొంటున్న దేశాలలో ముఖ్యంగా దిద్దుబాటు చర్యలు ఇప్పటికే ప్రారంభ మయ్యాయి. అమెరికా వంటి కొన్ని దేశాలలో అంతటా ఆంగ్ల భాషా వ్యవహా రమే ఉన్నా, తమదేశ భవిష్యదవసరాలను దృష్టిలో ఉంచుకొని విదేశీ భాషల ను నేర్చుకొనేలా కొత్త తరాన్ని ప్రోత్సహించడం ఇందుకు తగిన ఉదాహ రణగా పేర్కొనవచ్చు. దక్షిణాసియా భాషలతోపాటు జపనీస్, చైనీస్ (మాం డరిన్) తదితర భాషలను ఉన్నత స్థాయిలలో విధిగా నేర్చుకోవాలనే నిబంధన ఇప్పుడు అమెరికాలోని ముఖ్య రాష్ట్రాలలో అమలవుతుంది. ఈ భాషలన్నిటినీ ఒకే చోట నేర్పగలిగే విద్యాలయాలు అమెరికాలో అనేకం ఉన్నాయి. వివిధ భాషలతోపాటు, వివిధ బోధనాంశాలనుకూడా స్థానిక భాషలలో /మన మాతృ భాషలలో బోధించగలిగే భాషా వనరులను వృద్ధిచేసుకోవాలి. ఇటువంటి సమీకృత భాషా బోధన కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడంలో బహుభాషా వ్యవహార ప్రాంతమైన మన దేశంలోని విద్యాలయాలు వెనుకబడి ఉండడం గమనించి దిద్దుబాటుచర్యలు మొదలుపెట్టాలి.

**5. సమీకృత భాషావ్యవస్థల ఏర్పాటు తక్షణావసరం:**
వివిధ శాఖాలుగా, స్థాయిలుగా విభజించబడ్డ మన విద్యావ్యవస్థను పుష్టిమంతం చేయడానికి సమీకృత భాషా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ఇప్పటి తప్పనిసరి అవసరం. భౌగోళికంగా వేలకిలోమీటర్లలో విస్తరించి ఉన్న తెలుగు వ్యవహార ప్రాంతాన్నే ఉదాహరణగా తీసుకోండి. అన్ని ప్రాంతాలలోని భాషలోని వైవిధ్యాన్ని పట్టి చూపగలిగే వెసులుబాటు ఉన్న వ్యవస్థ మనకు లేదు. జిల్లాలు, మండలాలు... వంటి అంతర్విభాగాలలో వాడుకలో ఉన్న మౌఖిక భాషా వ్యవహారాన్ని "రికార్డు" చేసిన సందర్భాలు తక్కువ. మాండలికాల సేకరణపేరుతో ఇటువంటి ప్రయత్నం కొంత జరిగినా ఇంకా జరగవలసింది చాలా ఉంది. క్షేత్రస్థాయిలో వాడుకలో ఉన్న పదజాలం బోధనకు పనికిరాదన్న భావం మారాలి. జనరంజక (popular) భాషలోనే అన్ని బోధనాంశాలను బోధించే స్థాయినుంచి విద్యారంగం తనదైన, స్వీయ భావావిష్కరణకు అనుగుణంగా ఉండే పదజాలాన్ని/భాషను వృద్ధి చేసుకొనే కార్యక్రమాన్ని తక్షణం ప్రారంభించాలి. పాలనలో సౌలభ్యంకోసం వివిధ శాఖలుగా ప్రభుత్వ యంత్రాంగాలను విభజించుకొన్నట్టే, వీటన్నిటినీ పట్టి నడిపిస్తున్న భాషావనరుల వృద్ధికి సమీకృత భాషావ్యవస్థలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. కేవలం, దైనందిన వ్యవహారాలను నడపడానికి మాత్రమేకాక, భవిష్యదార్థిక వ్యవస్థలను నియంత్రించే దిశలోనూ, దేశ భద్రతా విషయంలోనూ భాషలను కీలకాంశాలుగా పరిగణించే తెలివిడి మన సమాజాలలో పాదుకోవలసి ఉంది.



ఆచార్య పి. పవన్ కుమార్
హైదరాబాద్ విశ్వవిద్యాలయం

# మొటిమలను తగ్గించేందుకు టీ ట్రీ ఆయిల్

**టీ ట్రీ ఆయిల్, కలబంద గుజ్జు..**
మొటిమలను తగ్గించేందుకు టీ ట్రీ ఆయిల్ ఎంతగానో పనిచే స్తుంది. ఇందులో శక్తివంతమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామే టరీ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని ఉపయోగిస్తే మొటిమలను తగ్గిం చుకోవచ్చు. ఇందుకు గాను కొద్దిగా కొబ్బరి నూనెను తీసుకుని అందులో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్‌ను వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి పూట ముఖంపై అప్లై చేయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే మొటిమలను తగ్గించుకోవచ్చు. ఇక మొటిమలు తగ్గేందుకు కల బంద గుజ్జు కూడా పనిచేస్తుంది. దీన్ని కూడా కాస్త తీసుకుని రాత్రి పూట మొటిమలు ఉన్న చోట రాసి మరుసటి రోజు ఉద యం కడిగేయాలి. దీని వల్ల కూడా ఈ సమస్య తగ్గుతుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధి కంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. కనుక గ్రీన్ టీ బ్యాగులను కూడా వాడవచ్చు. గ్రీన్ టీ బ్యాగ్‌ను తీసుకుని చల్లార్చి మొటి మలు ఉన్న చోట 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచాలి. తరువాత కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**తేనె, దాల్చిన చెక్క మిశ్రమం..** తేనె, దాల్చిన చెక్కలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలను తగ్గిస్తాయి. కొద్దిగా తేనె, దాల్చిన చెక్క పొడి తీసుకుని బాగా కలిపి మిశ్ర మంగా చేయా లి. దీన్ని మొటిమలపై రాయాలి. 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా మొటిమలను తగ్గిం చుకోవచ్చు. మొటిమలు తగ్గేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఇది చర్మంపై ఉండే బ్యాక్టీరియాను తొలగి స్తుంది. చర్మం పీహెచ్ స్థాయిలను నియంత్రిస్తుంది. కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుని దానికి 3 రెట్లు ఎక్కువ మొత్తంలో నీళ్లను కలపాలి. ఈ మిశ్రమాన్ని మొటిమలపై రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా మొటిమలు తగ్గిపోతాయి.



**ఆహారాల విషయంలోనూ..** మొటిమల సమస్య ఉన్నవారు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా జింక్ అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. జీడిపప్పు, బాదంపప్పు, గుమ్మడికాయ విత్తనాలు, నువ్వులు, శనగలు, పప్పు దినుసులను తినాలి. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేప లు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌ను తినాలి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే బెర్రీలు, పాలకూర, గ్రీన్ టీలతోపాటు ప్రొ బయోటిక్ ఆహారాలు అయిన పెరుగు, పాలు, మజ్జిగ వంటివి తీసుకుంటుండాలి. ఇక మొటిమలు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉంటే మంచిది. చక్కెర అధికంగా ఉండే పానీయాలు, స్వీట్లు, ఆవు పాలు, వేపుళ్లు, చిప్స్, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్, బేకరీ ఆహారాలు వంటివి తీసుకోకూ డదు. అలాగే పొగ తాగడం మానేయాలి. మద్యం సేవించకూ డదు. రాత్రి పూట త్వరగా నిద్రించి ఉదయం త్వరగా నిద్ర లేవా లి. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆహారపు అలవాట్లను మార్చు కుంటే మొటిమలను చాలా సులభంగా తొలగిం చుకోవచ్చు. అలాగే చర్మ సౌందర్యం కూడా మెరుగు పడుతుంది.

## మార్కెట్

### టాటా ఏఐజీ సైబర్ ఎడ్జ్ పాలసీ



ప్రముఖ బీమా సంస్థ టాటా ఏఐజీ జనరల్ ఇన్సూ రెన్స్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎంఎస్ ఎంఈలపై పెరుగుతున్న సైబర్‌దాడులు, డాటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి ప్రత్యేకంగా 'సైబర్‌ఎడ్జ్' పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ నేషనల్ హెడ్ నజ్మ్ బిల్గ్రామి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సైబర్ దాడులు అధికమవుతున్నాయని, అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటని ప్రతియేటా ఇక్కడ 20 వేలకు పైగా దాడులు జరిగి కోట్లాది రూపాయలు నష్టపోతున్నట్టు తెలిపారు. రాబోయే మూడేండ్లలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ ప్రీమియంలో దాదాపు 25 శాతం వాటా లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా సైబర్ బీమా రూ.900 కోట్ల స్థాయిలో ఉండగా, ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. ప్రధానంగా ఆర్థిక సేవలు, ఐటీ, ఎంఎస్‌ఎంఈ రంగాలకు చెందిన సంస్థలపై సైబర్ దాడులు జరుగుతున్నాయని, 2024లో ఈ రెండు రాష్ట్రాల్లో 62 లక్షల మాల్‌వేర్‌లను గుర్తించినట్టు, వీటిద్వారా రూ.19.5 కోట్ల నష్టం వచ్చినట్టు తెలిపారు.


### మళ్లీ పెరిగిన బంగారం ధర.. 10 గ్రాములు రూ.1.30 లక్షల పైకి

బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కొలొచ్చాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల పసిడి ధర ఒక్కరోజే దాదాపు రూ.3 వేలకు పైగా పెరిగి రూ.1,31,500కు చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర ధర రూ.1,17,150 పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజే రూ.10వేలకు పైగా పెరిగి రూ.1,71,300కు చేరింది. అంతర్జాతీయంగా మార్కెట్‌లో పసిడి ధర ఔన్సు మళ్లీ 4200 స్థాయిని దాటి 4,218 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. అమెరికా చరిత్రలో అత్యధిక కాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ఎట్టకేలకు ముగిసింది. దీంతో ఆర్థిక కార్యకలాపాలు ఎప్పటిలానే యథావిధిగా కొనసాగనున్నాయి. ముఖ్యంగా ఎకనామిక్ డేటా వెలువడనుంది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతకు మార్గం సుగమం కానుంది.

# రూ.లక్ష కోట్లు ట్రాన్స్‌ఫర్.. ఏంటీ ఫ్యాట్‌ఫింగర్ ఎర్రర్.?

ఒక చిన్నతప్పిదం కారణంగా కర్ణాటక బ్యాంక్ నుంచి లక్ష కోట్ల రూపాయలు వినియోగంలోని లేని బ్యాంక్ ఖాతాలోకి వెళ్లిపోయాయి. తమ పొరపాటును వెంటనే గుర్తించిన బ్యాంక్.. మూడుగంటల్లో ఆ మొత్తాన్ని వెనక్కి తెప్పించగలిగింది. 2023 ఆగస్టులో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది. ఇప్పుడది మరోసారి వెలుగులోకి వచ్చింది. తాజా ఆడిట్‌లో భాగంగా ఈ తప్పిదం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దృష్టిని ఆకర్షించింది. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా రిస్క్ మేనేజ్‌మెంట్ విషయంలో బ్యాంక్ తీసుకుంటున్న చర్యలపై ఆర్‌బీఐ అసంతృప్తి వ్యక్తంచేసిందని సంబంధిత వర్గాల సమాచారం. దాంతో బ్యాంక్ అధికారులు తమ లోపాలను సరిదిద్దుకునే పనిలో ఉన్నారు. అంతపెద్దమొత్తంలో డబ్బు బదిలీ కావడానికి ఫ్యాట్ ఫింగర్ ఎర్రర్ కారణం

**ఫ్యాట్ ఫింగర్ ఎర్రర్ అంటే..?** ఒక ట్రేడర్ లేక డేటా ఎంట్రీ వర్కర్ అనుకోకుండా టైపింగ్‌లో తప్పు సమాచారాన్ని ఎంట్రీ చేయడం లేక వేరొక కీని ప్రెస్ చేయడంతో జరిగే పొరపాటును ఫ్యాట్ ఫింగర్ ఎర్రర్ అంటారు. మామూలుగా వీటి వల్ల పెద్దగా ప్రమాదం ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో మాత్రం తీవ్ర ఆర్థిక నష్టానికి దారితీస్తాయి. కర్ణాటక బ్యాంక్ విషయానికే వస్తే.. ఆ రూ.లక్షకోట్లు వినియోగం లేని ఖాతాలోకి వెళ్లిపోయాయి. వెంటనే గుర్తించి వెనక్కి తీసుకురావడంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. ఎంత త్వరగా ఆ తప్పిదాన్ని గుర్తించి, సవరించుకున్నామన్న దానిపై నష్ట తీవ్రత ఆధారపడి ఉంటుంది.



**ఈపీఎఫ్ విత్‌డ్రా చేస్తున్నారా? ఇలా చేస్తే మీ సొమ్ముకు ట్యాక్స్!**
జర్మనీకి చెందిన మల్టీ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జూనియర్ ఉద్యోగి 2015లో హెడ్జ్‌ఫండ్‌కు 6బిలియన్ డాలర్లను తప్పుగా పంపారు. వాస్తవంగా అక్కడ ఎంటర్ చేయాల్సిన మొత్తం వేరు. అయితే తర్వాతరోజు ఆ మొత్తాన్ని వెనక్కి రప్పించారు. 2016లో బ్రిటిష్ పౌండ్ విలువ ఆరు శాతం పడిపోవడానికి ఈ ఫ్యాట్ ఫింగర్ ఎర్రరే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. పంపిస్తోన్న మొత్తంపై లేక ఆర్డర్ పరిమాణాల (స్టాక్ మార్కెట్‌లో అయితే)పై పరిమితి విధించడం వల్ల ఇలాంటి తప్పిదాలను నివారించవచ్చు. ఒక నిర్దిష్ట మొత్తానికి మించి జరిగే బదిలీలకు ఆథరైజేషన్ ఉండటం వల్ల కూడా ఆ ఎర్రర్ జరగకుండా చూసుకోవచ్చు. ఆటోమేషన్, ఎర్రర్ డిటెక్షన్ సిస్టమ్స్ ఈ తప్పులు జరగకుండా నివారిస్తాయని నిపుణులు వెల్లడించారు.

# ఈపీఎఫ్ విత్‌డ్రా చేస్తున్నారా?

ఉద్యోగ భవిష్య నిధిలో దాచుకున్న మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడాన్ని ఇటీవల కేంద్రం సులభతరం చేసింది. నిబంధనలను ఈపీఎఫ్ఓ సరళతరం చేయడంతో పాటు ఉపసంహరణ ఆప్షన్ల సంఖ్యనూ పెంచింది. ఏదైనా అత్యవసరమైతే తప్ప ఈపీఎఫ్ ఖాతాలో నగదును పదవీ విరమణ వరకు కొనసాగించాలనేది ఆర్థిక నిపుణులు చెప్పేమాట. సాధారణంగా ఈపీఎఫ్ ఖాతాలోని నగదు, దానిపై వడ్డీకి ఎలాంటి పన్నూ ఉండదు. కానీ, పదవీ విరమణకు ముందే విత్‌డ్రా చేసుకోకుండా నియంత్రించేందుకు ప్రభుత్వం ముందస్తు ఉపసంహరణలపైనా పన్ను విధిస్తోంది. ఆ నిబంధన ఏంటో ఇప్పుడు చూద్దాం..! ఈపీఎఫ్ అనేది ఈఈఈ కేటగిరీకి కిందకు వస్తుంది. అంటే కాంట్రిబ్యూషన్, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తాలు పూర్తిగా పన్ను రహితం. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం పాత పన్ను విధానంలో రూ.1.50 లక్షల వరకు డిపాజిట్‌పై పన్ను మినహాయింపు పొందొచ్చు. కొత్త పన్ను విధానంలో కేవలం యజమాని వాటాపై మాత్రమే మినహాయింపు లభిస్తుంది. రెండు పన్ను విధానాల్లోనూ ఈపీఎఫ్ ఖాతాలోని నగదు నిల్వలు, మెచ్యూరిటీ సొమ్ము పూర్తిగా పన్ను రహితం. అది ఐదేళ్లకు మించి ఖాతాను కలిగి ఉన్నప్పుడు మాత్రమే!



టాటా ట్రస్ట్‌లో విభేదాలు ముగియలేదా? నిబంధనలు ఏం చెప్తున్నాయ్? కనీసం ఐదేళ్లు ఉద్యోగంలో కొనసాగకపోతే ఈపీఎఫ్ ఉపసంహరణ సమయంలో పన్ను వర్తిస్తుంది. ఉద్యోగం మారాలనుకుంటున్నప్పుడు ఈపీఎఫ్ ఖాతాను మరో సంస్థకు బదిలీ చేస్తే రెండు సంస్థల్లో కలిపి ఎంత కాలం కొనసాగారన్నది పరిగణిస్తారు. మొత్తం ఐదేళ్ల కంటే తక్కువ కాలం ఖాతాను కొనసాగిస్తే, ఈపీఎఫ్ విత్‌డ్రాపై పన్ను ఉంటుంది. ఈపీఎఫ్ ఖాతాలో నగదు మొత్తం నాలుగు రకాలుగా జమవుతుంది. యజమాని/సంస్థ వాటా, ఉద్యోగి వాటా, సంస్థ చేసిన డిపాజిట్లపై వడ్డీ, ఉద్యోగి డిపాజిట్లపై వడ్డీ. ఐదేళ్ల కంటే తక్కువగా ఖాతాను కొనసాగించినప్పుడు ఉద్యోగి, సంస్థ డిపాజిట్ చేసిన మొత్తంతో పాటు వడ్డీపై ఉపసంహరణ సమయంలో పన్ను పడుతుంది. మీ ఆదాయపు పన్ను శ్లాబు రేటుపై ఆధారపడి ఉంటుంది. పాన్ కార్డు సమర్పిస్తే 10 శాతం టీడీఎస్ వర్తిస్తుంది. పాన్ వివరాలు సమర్పించకపోతే 34.60 శాతం వరకు టీడీఎస్ కట్ అవుతుంది. ఖాతాలో మొత్తం రూ.50 వేల కంటే తక్కువగా ఉన్నా లేదా సంస్థ మూసివేసినా /అనారోగ్యం కారణంగా ఉద్యోగం నుంచి వైదొలిగినా టీడీఎస్ ఉండదు. ఖాతాలో మొత్తం రూ.50 వేల కంటే ఎక్కువగా ఉండి ఐదేళ్ల కంటే తక్కువ కాలం ఉద్యోగంలో కొనసాగితే ఖాతాదారుడు ఫారం 15జీ/15హెచ్ సమర్పించి టీడీఎస్ మినహాయింపు పొందొచ్చు. అదే ఐదేళ్లు దాటితే ఈపీఎఫ్ విత్‌డ్రా పూర్తిగా పన్ను రహితం. ఈ నిబంధనలను ఓ ఉదాహరణతో చూద్దాం.. అనే వ్యక్తి మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని ప్రత్యేక పరిస్థితుల రీత్యా రూ.60 వేలు విత్‌డ్రా చేద్దామనుకున్నాడు. ప్రస్తుతం అతడి పీఎఫ్ ఖాతాలో అన్ని బ్యాలెన్సూలూ కలిపి రూ.3 లక్షలు ఉందనుకుందాం. ఇక్కడ 5 ఏళ్ల సర్వీసు కాలం పూర్తి చేయలేదు కాబట్టి విత్‌డ్రాపై పన్ను పడుతుంది. అతడి వార్షిక ఆదాయం రూ.10 లక్షలు ఉందనుకుంటే (కొత్త పన్ను ప్రకారం) 10 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. రూ.60 వేలకు 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. అదే 5 ఏళ్లు దాటి ఉంటే ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు.

# సంగీత ప్రియులకు గుడ్‌న్యూస్

## ఇక వాట్సాప్ స్టేటస్‌లో స్పాటిఫై మ్యూజిక్..!




సంగీత ప్రియులకు గుడ్‌న్యూస్. మీకు ఇష్టమైన పాటలు, ఆల్బమ్, పాడ్‌కాస్ట్‌లను నేరుగా వాట్సాప్ స్టేటస్‌కు షేర్ చేసుకునే వీలుంటుంది. ఇందుకోసం వాట్సాప్ సరికొత్త ఫీచర్‌పై పని చేస్తుంది. స్పాటిఫై నుంచి మాత్రమే ఈ పాటలను నేరుగా షేర్ చేసుకునే వీలుంటుంది. ఇప్పటి వరకు ఫొటోలు, వీడియోలు మాత్రమే స్టేటస్‌గా పెట్టుకునే అవకాశం ఉండగా.. ఇకపై స్టేటస్‌లో పాటలు సైతం షేర్ చేసుకోవచ్చు. ప్రతి పాట, ఆల్బమ్, పాడ్‌కాస్ట్‌లో కొత్త షేర్ బటన్ ఉంటుందని స్పాటిఫై వెల్లడించింది. ఈ బటన్‌ని ట్యాప్ చేయడం వల్ల వాట్సాప్‌తో సహా మల్టిపుల్ షేరింగ్ ఆప్షన్స్ ఉంటాయని చెప్పింది. కేవలం ఒకే ట్యాప్‌తో మీకు ఇష్టమైన ట్రాక్‌ను నేరుగా వాట్సాప్‌కు జోడించవచ్చని చెప్పింది. ఈ ఫీచర్‌ని క్రమంగా అందుబాటులోకి తీసువస్తుంది. ప్రస్తుతం మొబైల్స్‌లో ఈ బటన్ కనిపిస్తుంది. ఎవరికైనా కనిపించకపోతే త్వరలోనే అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. ఈ ఫీచర్ కేవలం మ్యూజిక్‌కు మాత్రమే పరిమితం కాకుండా స్టేటస్‌లో ఇష్టమైన పాడ్‌కాస్ట్, ఆడియో బుక్, స్పాటిఫై షోను సైతం షేర్ చేయొచ్చు. ఇది మీ ఫ్రెండ్స్, కుటుంబీకులు స్పాటిఫై యాప్‌లో మీ స్టేటస్‌ని నేరుగా పాటలు, పాడ్‌కాస్ట్‌ను వినేందుకు అనుమతి ఇస్తుంది. ఇకపై య్పాటిఫై ప్రతి పాట, షో కింద షేర్ బటన్ ఇస్తుంది. దానిపై ప్రెస్ చేసి వాట్సాప్ ఆప్షన్ ఎంచుకొని ఆపై మై స్టేటస్‌లోకి వెళ్లి వాట్సాప్ అకౌంట్‌కి పోస్ట్ చేయాలి. కొన్ని సెకన్లలోనే మీకు ఇష్టమైన ట్రాక్ స్టేటస్‌లో కనిపిస్తుంది. మీ కాంటాక్ట్స్ వినడానికి, చూసేందుకు అందుబాటులో ఉంటుంది. దీని కోసం ముందుగా మీ ఫోన్‌లో స్పాటిఫై యాప్‌ను ఓపెన్ చేయాలి. ఆ తర్వాత పాట, ఆల్బమ్, పాడ్‌కాస్ట్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు షేర్ చేయాలనుకుంటున్న ట్రాక్‌ని ఎంచుకోవాలి. షేర్ బట్‌ను ప్రెస్ చేసి దిగువన లేదంటే కుడివైపున కనిపించే షేర్ సింబల్‌ని క్లిక్ చేయాలి. ఇందులో వాట్సాప్‌ని ఎంపిక చేసుకొని.. ఇక్కడ షేరింగ్ ఆప్షన్స్ నుంచి వాట్సాప్‌ని ఎంపిక చేయాలి. వాట్సాప్ ఓపెన్ అయ్యాక మై స్టేటస్‌ని ఎంచుకొని.. అనంతరం పోస్ట్‌పై క్లిక్ చేయాలి. దాంతో మీకు ఇష్టమైన మ్యూజిక్ మీ స్టేటస్‌లోకి వెళ్తుంది. మీ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారందరూ మీ స్టేటస్‌ను వినేందుకు అవకాశం ఉంటుంది. ఎవరైనా మీ స్టేటస్ నుంచి మ్యూజిక్ వినొచ్చు. ఈ ఫీచర్ అందరికీ అందుబాటులో లేదని.. త్వరలోనూ యూజర్లందరికీ అందుబాటులోకి వస్తుందని స్పాటిఫై చెప్పింది. ప్రస్తుతం స్పాటిఫైలో ఆప్షన్ కనిపించకపోతే.. త్వరలో రానున్న అప్‌డేట్‌లో ఖచ్చితంగా అందుబాటులోకి వస్తుందని చెప్పింది.

# నాణ్యత విషయంలో రాజీపడొద్దు



### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, నవంబర్ 13(నినాదం):** అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.మచ్చ బొల్లారం 133 డివిజన్ లో అభివృద్ధి పను లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్.మచ్చ బొల్లారం హరిజన బస్తీ కుమ్మరి బస్తీ లో 26 లక్షలతో గంగపుత్ర సంఘం మచ్చ బొల్లారం దగ్గర.9 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్లకు శ్రీకారం చుట్టారు. హరిజన బస్తీలో రోడ్డు పనులు ప్రారంభోత్సవం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు వెంకటేష్ ,రాజయ్య , నరసింహులు, యాదగిరి , శివకుమార్, సుమంత్ సులోచన ,పెంటమ్మ ,నూర్జహాన్, వనజ, భారతి ,కాజా ,బేగం, డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి , సర్వేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, లడ్డు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ ,దేవా, సంపత్, యాదవ్, భగీరథ పాల్గొన్నారు.

# తాండూరులో నకిలీ నోట్ల తయారీ ముఠా గుట్టురట్టు



**వికారాబాద్, నవంబర్ 13(నినాదం):** తాండూరు పట్టణాన్ని కేంద్రంగా చేసుకొని నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించి చలామణి చేస్తున్న గ్యాంగ్‌ను సౌత్ వెస్ట్ జోన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సౌత్ జోన్ పోలీస్ కమిషనర్ చంద్రమోహన్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కస్తూరి రమేష్ బాబు, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ సోహైల్, మొహమ్మద్ ఫహాద్, షేక్ ఇమ్రాన్, ఒమర్ ఖాన్, తహా, సయ్యద్ అల్తమాష్ ఉన్నారు. పోలీసుల ప్రకారం. ప్రధాన నిందితుడు కస్తూరి రమేష్ బాబు తన సోదరి కె.రామేశ్వరి సహాయంతో తాండూరులోని తన ఇంట్లో నకిలీ నోట్ల ముద్రణ యం త్రాంగాన్ని ఏర్పాటు చేసుకు న్నాడు. తాండూరు కోకట్ రోడ్‌లోని నివాసం వద్ద అవసరమైన స్కానర్, కంప్యూటర్, ప్రింటర్, జె కె బాండ్ పేపర్ వంటి సామాగ్రిని సేకరించి నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించేవారు. నకిలీ నోట్ల తయారీ విధానం ఇలా ఉంది.. ముందుగా అసలు కరెన్సీ నోట్ల ముందు, వెనుక భాగాలను స్కానర్ ద్వారా స్కాన్ చేసి, ఆ చిత్రాలను ఫోటోషాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా సవరణలు చేసి, కరెన్సీ పరిమాణానికి సరిపోయేలా సర్దుబాటు చేసేవారు. అనంతరం వాటిని జేకే బాండ్ పేపర్‌పై ముద్రించి, బ్లేడ్ సహాయంతో అసలు నోట్ల సైజ్‌కి కట్ చేసేవారు. ఈ నకిలీ నోట్లను మార్కెట్లో చలామణి చేయాలని యత్నిస్తుండగా పోలీసులు గోప్య సమాచారం ఆధారంగా దాడి చేసి ముఠాను పట్టుకున్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో

# రోగులకు పండ్లు పంపిణీ



**అల్వాల్, నవంబర్ 13 (నినాదం) :** మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మల్కాజిగిరి కార్యక్రమాలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గురువారం పండ్లను పంపిణీ చేశారు. సెవెన్ రా ఫౌండేషన్ హైకోర్టు అడ్వకేట్, చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కటకం మురలీధర్ హాజరై ఫౌండేషన్ సభ్యులతో కలిసి రోగులకు పండ్లను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ కీర్తి కుమార్ హైకోర్టు అడ్వకేట్ అయిఉండి చిన్న వయసులో సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని ఒక ఫౌండేషన్ స్థాపించి అతికొద్ది సమయంలోనే అనేక సేవా కార్యక్రమాలను అంది స్తున్నారని అన్నారు.ఫౌండేషన్ స్థాపించిన రోజును పురస్కరించుకొని రోగులకు పండ్లను పంపిణీ చేయడమే కాకుండా గతంలో విద్యార్థులకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఎగ్జామ్ ప్యాడ్స్,స్టడీ మెటీరియల్స్ అందించడం లాంటి కార్యక్రమాలను చేసి ఉన్నారని ఫౌండేషన్ సేవలను అభినంది స్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత,ఏవో డాక్టర్ సంగీత్ కుమార్,లతోపాటు తిప్పారపు లక్ష్మణ్, కేశపాగ రామచందర్,సాత్విక్,సమైక్, చంచు అశోక్, మనోహర్, యాతాకుల అశోక్,రామకృష్ణ, విజయరావు,ప్రణయ్,అంజి, ప్రభాకర్, సంతోష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘునందన్ రావు



**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట పట్టణంలోని అడ్వకేట్ తుంగ కనకయ్య కుమారుడు వివాహం ఇటీవల జరిగింది సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అడ్వకేట్ తుంగ కనకయ్య ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్య కర్తలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సంస్కృతి స్కూల్‌లో బాలల దినోత్సవం సందడి



**చేవెళ్ల,నవంబర్ 14(నినాదం):** బాలల దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధి పామెన గ్రామ శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కమ్యూనిటీ హెల్పర్స్ ఫ్యాన్సీ డ్రెస్ పోటీ నిర్వహించారు. వైద్యులు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, సైనికులు వంటి వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సేవా వృత్తుల విలువను అర్థం చేసుకునే అవకాశం లభించిందన్నారు. శుక్రవారం కూడా బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ రెహీన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో పార్క్, దేవాలయాభివృద్ధికి కృషిచేస్తా

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 13 (నినాదం)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ 11వ బ్లాక్ ఇళ్ల సముదాయాల వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని ఖాళీ స్థలంలో పార్కు నిర్మాణంతో పాటు దేవాలయాన్ని నిర్మింప చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కుత్బుల్లాపూర్ లోని అనేక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతులను కల్పించామన్నారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు పార్కు నిర్మాణంతోపాటు, దేవాలయాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని స్థానికులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ 11వ బ్లాక్ అధ్యక్షులు వినోద్ నాయక్, కమిటీ సభ్యులు రాజు, చాంద్, గౌస్, గజేంద్ర, జావిద్, మిథున్, దీపిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవన్‌ను త్వరలో పూర్తి చేస్తాం

### బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, నవంబర్ 13 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ నగర్ ఫేజ్–1లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ భవన్ మరొక నెలలో పూర్తి కానుందని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమ్యూనిటీ భవన్ పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, సోనియాగాంధీ కాలనీ–ఫేస్–1 అధ్యక్షుడు భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు మైలారం బాల్ నరసింహ, సెక్రటరీ గోపాల్, రాజు, సిద్దు, రాజారత్నం, భానునేత, రామారావు, యాదగిరి, హరి, గిరిజ, కాంతమ్మ, నీలమ్మ, శారద, సుమతి, పద్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఘన సన్మానం



**మహేశ్వరం నవంబర్ 13 (నినాదం) :**ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ గారిని దుర్గా నగర్ కాలనీ కార్యవర్గ సభ్యులు తదితరులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు తో కలిసి పూల మాలలు వేసి మిఠాయి తినిపిస్తూ శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఆయన స్థానిక ప్రజలు స్నేహితులు బంధువులు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో దుర్గా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ జగన్నాథరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి బూరం వెంకటేష్ సుబ్బురు సందీప్ కుమార్ సల్వాడి సతీష్ రవి ప్రశాంత్ చారి బుచ్చిరెడ్డి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులందరూ కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు

# సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలి

### బీజేపీ నేత కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేశారు. గురువారం బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానికులతో కలిసి సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని సకాలంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని గుత్తేదారుకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయి, సుంకారి చందు, ఉపేందర్ రెడ్డి, గూడం నరసింహ, చిన్న గౌడ్, చంద్ర గౌడ్, సతీష్, గౌస్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సన్నద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి. కర్ణన్



**హైదరాబాద్, నవంబర్ 13 (నినాదం) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సర్వం సన్నద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఈ నెల 14 వ తేదీన ఎన్నిక కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ మీడియా సెంటర్ లో పాత్రికేయులకు కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.నవంబర్ 14వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు. నోటా తో కలిపి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఈసీఐ నుండి ప్రత్యేక అనుమతి తీసుకుని ఈ సారి 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గరిష్టంగా 10 రౌండ్ లు చేస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ సాధారణ పరిశీలకులు , ఈసీఐ బృందం పరిశీలిస్తారని చెప్పారు.కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ ఉంటారని అన్నారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా, ఈసి యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్ లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు. జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ మాటాడుతూ.. రేపు కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ అధికారి పి సాయిరాం, విజిలెన్స్ అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగారం పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి



**కీసర, నవంబర్ 13, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపా లిటీ పరిధిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయ వలసిందిగా ప్రజలు విన్నపం చేస్తున్నారు. తెలంగాణా రాజ్యా ధికార పార్టీ నాయకులు నాగారం మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రతికీ నిర్లక్ష్యం చూపుతున్నారని ఆ గ్రామ వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఇటీవల మూడవ తరగతి విద్యార్థి ఒకరు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడిన సంఘటన అందరికీ తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ ప్రమాదానికి కారణం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడమే అని స్పష్టమైంది. నాగారం మున్సిపాలిటీ పరిధిలో కూడా చాలా చోట్ల ట్రాన్స్ఫార్మర్లు రక్షణ కంచెలు లేకుండా, బహిరంగ ప్రదేశాల్లో, పాఠశాలలు, ఇళ్లు, దుకాణాల దగ్గర ఉన్నాయి. ఇది ప్రజల ప్రాణాలకు ముప్పు గా మారే అవకాశముంది కాబట్టి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజల భద్రత కోసం నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ బలమైన రక్షణ కంచెలు ఏర్పాటు చేయవలసిందిగా మా విజ్ఞప్తి విన్నపించుకుంటున్నారు. ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నారు. వికారాబాద్ ఘటనను దృష్టిలో ఉంచుకొని, ప్రజల ప్రాణ రక్షణ కోసమే విజ్ఞప్తి చేస్తున్నమని గంద్ర కమలాకర్, రాచమళ్ళ లక్ష్మణ్, ప్రవీణ్ కుమార్ తెలుపుతూ వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై చలో న్యూఢిల్లీ



**జవహర్ నగర్, నవంబర్ 13 (నినాదం):** తెలంగాణలో సమ సమాజ స్థాపన, సాంఘిక న్యాయం రాజకీయ అభివృద్ధిలో బీసీలు ముందుకు వెళ్లాలంటే వారికి 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని తెలంగాణ ఎంబీసీ సంక్షేమ సంఘం పునరుద్ఘాటించింది. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద, వచ్చేనెల డిసెంబర్ 10 న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ను ఆవిష్కరించారు. తద్వారా బీసీల సత్తా చాటాలని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెలుకబడి ఉన్నారని వారి సంక్షేమం కోసం అన్ని పార్టీలు రాజకీయాల కతీతంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే బిల్లులు తీసుకువచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు కృషి చేయాలని తద్వారా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి బీసీల రిజర్వేషన్ల బిల్లు అమలు అయ్యేటట్టు చూడాలని పేర్కొన్నారు. బీసీల చత్తాను చాటేందుకు చలో ఢిల్లీ కార్యక్రమం ఒక మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సబ్బండ వర్గాల నాయకులు బీసీ సంఘాలు ఏకతాటిపై నిలిచి బీసీల బిల్లును సాధించేవరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి ,ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరి కార్ సుధాకర్, వివిధ కుల సంఘ నాయకులు తదితరులు తాటికొండ శ్రీరాములు, మారోజు సోమాచారి ,వెంకటాచారి, దేవేందర్, రేగోటి సురేష్, కేకే చారి, నరసింహ, యాకచారి, రాజు యాదవ్, నర్రా మహేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

### నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 13 (నినాదం) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం పొందుటకు ఒక వరం లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి దుదెల శ్రీధర్ బాబు ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలువురు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కావలసిన నిధులను మంజూరు చేయించి గురువారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను కొలను హనుమంత రెడ్డి బాధితులకు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

అందులో భాగంగా ప్రగతి నగర్ కు చెందిన తొండిపు సతీష్ శ్రవణ్ కు 60వేలు, గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన నిర్మలకు 60వేలు, డివిజన్ చింతల్ కు చెందిన కే శేషగిరిరావుకు రూ.50వేలు, వల్లభాయ్ నగర్ వాసులు కుమ్మరత్నం రూ 60వేలు, 129 డివిజన్ సూరారం శివాలయం నగర్ వాసులు నక్క సుశీల కు రూ 32,500/-, గాజులరామారం 125 డివిజన్ చంద్రగిరి నగర్ వాసులు మహమ్మద్ హమీద్ కు రూ. 53,500/-లు, దుండిగల్ మున్సిపాలిటీ దూలపల్లి వాసులు సురకంటి ప్రభాకర్ కు రూ 60వేల చెప్పురా మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలోని ఎల్ఓసి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అర్హులైన వారు ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి (గోపాల్) పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, పెరిక శివ, ఎండీ జాకీర్ , సంతోష్ ముదిరాజ్, రాజి రెడ్డి, ప్రవీణ్(లడ్డు), భాస్కర్ రెడ్డి, గురువ రెడ్డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐటీని సందర్శించిన బ్లాక్‌బాడ్ ప్రతినిధుల బృందం



**రాజేంద్రనగర్, నవంబర్13 (నినాదం) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలంలోని సిబిఐటి కాలేజీని బ్లాక్ బాడ్ ప్రతినిధుల బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి .వి.నరసింహులు మాట్లాడుతూ సామాజిక ప్రభావాన్ని పెంచే సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రంగంలో ప్రపంచ నాయకత్వం వహిస్తున్న బ్లాక్ బాడ్ సంస్థ ప్రతినిధుల బృందం చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ని ఇండస్ట్రీ ఇంటరాక్షన్ అకాడమిక్ , పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని బలోపేతం అన్నారు.బ్లాక్‌బాడ్ సంస్థ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, కోస్టారికా, భారత్ యునైటెడ్ కింగ్‌డమ్ దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుందని. ఈ సంస్థ నాన్ ప్రాఫిట్, విద్యా , సామాజిక బాధ్యత కలిగిన రంగాలకు అవసరమైన సాఫ్ట్‌వేర్ పరిష్కా రాలను అందిస్తూ, ఫండ్‌రైజింగ్, నాన్‌ప్రాఫిట్ ఆర్థిక నిర్వహణ, డిజిటల్ డొనేషన్స్, గ్రాంట్ మేకింగ్, కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ , ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రంగాల్లో సేవలు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బాడ్ ప్రతినిధులు కెవిన్ గ్రెగోయర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కైల్ క్రాగర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ,డిప్యూటీ హెడ్ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్,ఆటో ఓర్, సీనియర్ డైరెక్టర్ వర్క్‌ఫోర్స్ స్ట్రాటజీ, రాజీవ్ గర్జియా, వైస్ ప్రెసిడెంట్ కంట్రీ జనరల్ మేనేజర్ మిస్ హర్దీప్ కౌర్, డైరెక్టర్ హ్యూమన్ రిసోర్సెస్ మిస్ శ్రుతి గంటి, సీనియర్ మేనేజర్ టాలెంట్ ఆక్విజిషన్ మనోహర్ కుమార్, హెచ్ఆర్ఐఎస్ అనలిస్ట్, ప్రిన్సిపల్ లక్ష్మి పొన్నలూరి, చీఫ్ ఆఫ్ స్టాఫ్ నిఖిల్ కుమార్, ఎర్లీ ఇన్ కెరీర్ స్టాఫ్ రిక్రూటర్ పాల్గొన్నారు.

# యునాని వైద్యశాలను అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, నవంబర్ 13 (నినాదం) :** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి ప్రాంతంలోని ప్రభుత్వ యునాని వైద్యశాల ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ను ఆకస్మి కంగా సందర్శించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, డాక్టర్ సానియా ఫాతిమా ఫార్మాసిస్ట్ దయానంద ఆసుపత్రి కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, మున్సిపల్ శానిటేషన్ అధికారులను తక్షణ చర్యలు తీసుకుని ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ, ప్రతి ప్రజా వైద్యశాలలో నాణ్యమైన సేవలు అందేలా కృషి కొనసా గుతుందని సిబ్బందికి తెలి పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జె.ఎ.సి వెంకన్న, ఉస్మాన్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, మారె డ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల దిక్సూచిగా చల్లూరు పాఠశాల





### విద్యార్థులసర్వతోముఖాభివృద్ధి లక్ష్యం
### న్యూస్ ప్రజెంటేషన్ ఇంగ్లీష్ క్లబ్‌ల పట్ల హర్షం
### విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు దిక్సూచిగా చల్లూరు పాఠశాల ఉందని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా ఈ పాఠశాల ఉపాధ్యాయులు పనిచేయడం జరుగుతుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని చెల్లూరు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతినిత్యం నిర్వహించే న్యూస్ రీడింగ్ తో పాటు, ఇంగ్లీష్ క్లబ్ల నిర్వహణ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పాఠశాల సుందరీ కరణ, విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. చల్లూరు పాఠశాలకు చెందిన విష్ణు అనే విద్యార్థి టెడ్ హెడ్ అంతర్జాతీయ ప్లాట్ఫారంపై ఇంగ్లీషులో ఉపన్యాసం ఇవ్వడం తో పాటు పాఠశాలకు చెందినఇక్రా ఇంగ్లీష్ క్లబ్ గురించి వివరించడంతో విద్యార్థులను ప్రశంసిస్తూ ఆకునూరు మురళి వారికి పెన్నులు బహుకరించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అవలంబిస్తున్న విధి విధానాలను తెలుసుకోవడంతోపాటు విద్యార్థులకు సంబంధించిన పరీక్ష వివరాలు రికార్డులను పరిశీలించి ప్రతి విద్యార్థి ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాలలో ప్రతినిత్యం జరుగుతున్న కరుక్యులమును పరిశీలించి ఇదే తరహాలో ప్రతినిత్యం జరిగేలా చూడాలని చల్లూరు పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ సాధించే దిశగా అడుగులు వేసేందుకు ఉపాధ్యాయులు సహాయ సహకారాలు మరింతగా అందించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అడిషనల్ బాడీస్ అశ్విని తానాజీ వాకిడే, జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య, ప్లానెట్ కోఆర్డినేటర్ జంబో శ్రీనివాస్, తాసిల్దార్ అనుపమ రావు, ఎంపీఓ సురేందర్, ఎంఈఓ శోభారాణి, జి సి ఈ ఓ కృపారాణి ,అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మధ్యాహ్నభోజననిర్వహకుల వినతి**

చల్లూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న నిర్వాహకులు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వద్దకు వెళ్లి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఐదు నెలలుగా విద్యార్థులకు పెడుతున్న కోడిగుడ్ల డబ్బులు రాకపోవడంతో పాటు రెండు నెలలు కావస్తున్న జీతాలు రావడం లేదని దీనితో మేము ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మురళి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రతి నెల జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తానని హామీ ఇచ్చారు.



## సెరా లైఫ్ క్లినిక్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంఎంహెచ్ఓ డాక్టర్ చందు

### వైద్యశాఖ అనుమతులు లేకుండా క్లినిక్ నడిపితే చర్యలు తీసుకుంటాం

**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో పాత సిటీ కేబుల్ గల్లీలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను గురువారం డిప్యూటీ డిఎం అంటే చూడ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా బెంగళూరుకు చెందిన పునర్ అనే వ్యక్తి వైద్యం అందిస్తున్నాడని వైద్యారోగ్య శాఖ అనుమతులు లేకుండా ఇక్కడ ఎలాంటి క్లినిక్ నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ చందు హెచ్చరించారు. కేవలం మున్సిపాలిటీ అనుమతులు తీసుకొని వైద్యం అందిస్తున్నాడని వైద్యశాఖ అనుమతులు లేవని వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు తీసుకొని సూచించారు. అనంతరం డాక్టర్ చందు మాట్లాడుతూ, ప్రజలు ఎవరిని పడితే వారిని గుడ్డిగా నమ్మకూడదని అర్హులైన డాక్టర్లచే వైద్యం చేయించుకోవాలని అర్హత గల వైద్యులతో వైద్యం చేయించుకుంటే ఫలితం ఉంటుందని సూచించారు. ప్రజలందరూ కూడా ప్రభుత్వాసుపత్రిలో లభించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇలాంటివారిని గుడ్డిగా నమ్మకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రాజు సబ్ యూనిట్ ఆఫీసర్ సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సెరాలో వైద్య సేవలు బాగున్నాయి.. ప్రజలు**

బెంగళూరుకు చెందిన పునత్ అనే వ్యక్తి మోకాళ్ళ నొప్పులకు కీళ్ల నొప్పులకు వివిధ రకాల రోగాలకు అందిస్తున్న వైద్య సేవలు బాగున్నాయని మాకు నయమవుతున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో చందు తనిఖీకి వచ్చిన సమయంలో ప్రజలు డాక్టర్కు మద్దతుగా క్లినిక్ కు వచ్చిన రోగులు మాట్లాడడం కనబడింది. గత మూడు నెలలుగా వివిధ గ్రామాల నుండి వంద లాదిమంది వృద్దులు ఇక్కడ వైద్యం చేయిం చుకున్నట్లు తెలుస్తుంది. కొంతమంది స్థానిక డాక్టర్లు ఫిర్యాదు చేయడంతో ఈ క్లినిక్ ను తనిఖీ చేసినట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల, సెప్టెంబర్ 13(నినాదం):** మండలంలోని మద్దుట్ల గ్రామంలో గురువారం ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి ,పోతాని రవి ,కెల్లేటి రమేష్ ,అరుణ్ రావు, మహిపాల్ రావు, శ్రీకాంత్, భూమయ్య ,లక్ష్మణ చారి ,తదితరులు పాల్గొన్నారు.



## సమద్ నవాబ్ చైర్మన్, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్, డెవెలప్‌మెంట్ కమిటీ

**కరీంనగర్, నవంబర్ 13(నినాదం):** జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్, డెవెలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నేడు నగరంలోని హొటల్ మైత్రి లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్, డెవెలప్ మెంట్ కమిటీ చైర్మన్ సమద్ నవాబ్ మాట్లాడుతూ, ఈ నెల 18న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కమిటీ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి పర్యటనలో భాగంగా నగరంలోని కరీంనగర్ ఫంక్షన్ హాల్ లో ఉమిద్ పోర్టల్ వక్ఫ్ కు సంబంధించిన మూడు అంశాల మీద చర్చ నిర్వహించనున్నారు. వాటికి సంబంధించి ఈ సమావేశానికి హాజరయ్యే సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ అవగాహన సదస్సుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఈద్గా, దర్గా, ఖబ్రస్తాన్ , మస్జీద్, మదర్సా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నేతలు మైనారిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు యం.డి. లయిక్, అబ్దుల్ రెహమాన్, ఎండి చాంద్, ఇర్ఫాన్, మొహమ్మద్ ఖలీముద్దీన్, మహమ్మద్ ఆమేర్, మన్సూర్, తవక్కలి తదితరులు పాల్గొన్నారు



## చలో కామారెడ్డి.. బిసి ఆక్రోశ సభ పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** కామారెడ్డిలో నిర్వహించే బి సి ఆక్రోశ సభ పోస్టర్ గురువారం జమ్మికుంట పట్టణంలో ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ చందు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో నియోజకవర్గ బీసీ, ఎస్సీ, ఎస్టి ప్రజలు విద్యావంతులు మేధావులు నాయకులు విద్యార్థులు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి లో ఈనెల 15న 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి నిర్వహించే బీసీ ఆక్రోశ సభకి నియోజకవర్గ బిసిలు, మద్దతుగా ఎస్సీ ఎస్టీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల జాక్ అధ్యక్షుడు వీరన్నా, మైనార్టీ అధ్యక్షుడు రహమాన్, మండల కమిటీ సభ్యులు తిరుపతి, సందీప్, రవికిరణ్ పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు




**కరీంనగర్, నవంబర్ 13(నినాదం):** శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్, మహిళా భద్రత మాదకద్రవ్య నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు వచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి మాట్లాడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులతో సోదర భావంతో ఉండాలని రాగింగ్ ను అరికట్టడానికి ప్రయత్నాలు చేయాలని నేటి సీనియర్ విద్యార్థులు ఒకప్పుడు జూనియర్ విద్యార్థులని మరవరాదన్నారు. ర్యాగింగ్ చేసినట్టు తెలిస్తే కళాశాల నుండి డిస్మిస్ చేయడమే కాకుండా పోలీస్ కేసు కూడా అవుతుందన్నారు. కొత్తపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ విద్యార్థులు విలువలతో ఉండాలని వారు చదువు కోసం వచ్చారని మాదకద్రవ్యాల వల్ల వారి జీవితం చెడిపోతుందని ఇంటలిజెన్స్ వర్గం చాలా క్రియాశీలకంగా పనిచేస్తుందని మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం చట్టరీత్యా నేరమని అలాంటి విద్యార్థులు శిక్షార్హులు అవుతారని అన్నారు. షీ టీమ్స్ విభాగానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో అమ్మాయిలను ఎటువంటి వేధింపులకు గురి చేయవద్దని ఏదైనా జరిగినట్లయితే కేసు నమోదు అవుతే జీవితంలో వారికి ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగము రాదని, అమ్మాయిలు కూడా తోటి అమ్మాయిలతో బాధించే విధంగా మాట్లాడవద్దని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోకి ఉన్నత చదువు కోసం రావాలని అనవసరంగా తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితబోధ చేశారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. హరికాంత్ మాట్లాడుతూ ర్యాగింగ్ను అంతం చేసి స్వచ్ఛ శాతవాహనగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ రమాకాంత్, చీఫ్ వార్డెన్ డా. నజీముద్దీన్ మున్వర్, హాస్టల్ వార్డెన్స్ డా.కృష్ణకుమార్, సావిత్రి, కేర్ టేకర్ సంధ్య, రమేష్ కామర్స్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చుక్కలతను సన్మానించిన బిజెపి రాష్ట్ర నేతలు

**కరీంనగర్, నవంబర్ 13(నినాదం):** కరీంనగర్ పట్టణం ఉస్మాన్ పుర కు చెందిన చుక్క నరసయ్య పోచమ్మ , దంపతుల కూతురు చుక్కలతఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు.. సొల్లు అజయ్ వర్మ డాక్టర్ పుల్లెల పవన్ లు గురువారం రోజున ఆమెను ఘనంగా సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో " రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. చుక్క లత తండ్రి బాల్యంలోనే మృతి చెందారు. తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లత ను పోషిస్తూ చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత



చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్కవోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరించిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు, ఇతర మిత్రులకు చుక్కలత కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ లత తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన ముష్కే రాధమ్మ(68) అనే వృద్ధురాలు కడుపునొప్పి భరించలేక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన సైదాబాదులో చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో పాటు తీవ్ర జ్వరంతో బాధపడుతూ మతిస్థిమితం సరిగా లేని రాధమ్మ బుధవారం మధ్యాహ్న సమయంలో ఇంటి నుండి బయటికి వెళ్లి జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. మృతురాలి కుమారుడు తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం వందేమాతరం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందే మాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు . అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఈనెల నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు, కార్యకర్తలు విద్యార్థులు, యువత వివిధ సంఘ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు

**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ముఖ్య అనుచరులు వీణవంక మాజీ సింగల్ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి కూతురు డా,,సుప్రియ - డా,,ఆదిత్య కిషోర్‌లి ల వివాహం బుధవారం కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో జరిగింది. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు పెరవేన రమేష్ గారి కుమారుడు అఖిల్ - దివ్య ల వివాహం జమ్మికుంట లోని యంపిఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ నూతన వధూవరులను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఈటల రాజేందర్ పిఎ ఎదులాపురం నరేందర్,,బీజేపీ నాయకులు కొమ్ము అశోక్,బొంతల అమరేందర్ తదితరులు ఆశీర్వదించారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 9వ ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే

**కరీంనగర్, నవంబర్ 13(నినాదం):** స్థానిక బోయివాడ శ్రీ చైతన్య పాఠశాల లో నవంబర్ 14 పిల్లల దినోత్సవన్ని పూరస్కరించుకొని ముందస్తుగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాల్గొని గెలుపొందిన విద్యార్థులు, తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాలల ఏజీఎం ఎం రాజు విచ్చేసి, ఒలంపిక్ జెండాను ఎగరవేసి స్పోర్ట్స్ డే ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, 9వ అన్యువల్ ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం తల్లిదండ్రులు అదృష్టంగా భావించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గురుప్రీత్ కౌర్, జోనల్ పిఈటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మార్కెట్‌లో విజిలెన్స్ అధికారుల సోదాలు

**జమ్మికుంట, నవంబర్ 13 (నినాదం):** జమ్మికుంట పత్తి మార్కెట్లో కరీంనగర్ రీజినల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాలకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐలు వరుణ్,అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రికార్డుల తనిఖీలు చేపట్టారు. వ్యాపార లావాదేవీలు, రికార్డులకు సంబంధించిన వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా జరిగిన లావాదేవీలు, రికార్డులకు సంబంధించిన వివరాలు పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ రాజాను ప్రతినిత్యం జమ్మికుంట మార్కెట్లో జరుగుతున్న క్రయవిక్రయాలను గురించి తెలుసుకోవడంతో పాటు వ్యాపారులు రైతులకు చెల్లిస్తున్న లావాదేవీలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకుని వచ్చిన పత్తి వివరాలు రికార్డులో నమోదు చేస్తున్నారో లేదో పరిశీలించారు. గతంలో వ్యవసాయ మార్కెట్లో జరిగిన క్రయవిక్రయాలతో పాటు వ్యాపారులు రైతులకు చెల్లించిన వివరాలను పరిశీలించి చెల్లింపులు గురించి అడిగి తెలుసుకున్నారు .ప్రతినిత్యం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు చేస్తున్న వ్యాపారులు మార్కెట్ ఫీజు బకాయిలు గురించి ఆరా తీశారు. నివేదికను తయారుచేసి ఉన్నత అధికారులకు అందజేస్తామని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ ధిక్కార స్వరం కాళోజి



**మహాముత్తారం, నవంబర్ 13(నినాదం):** తెలంగాణ ధిక్కార స్వరం కాళోజి నారాయణరావు అని మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబశివరావు అన్నారు. కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ గొంతుక కాళోజి నారాయణరావు అని ప్రజా కవిగా హక్కులనేతగా కాళోజి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. పాఠశాల టీచర్ కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ అన్యాయని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవ ముక్తి ప్రాప్తి అన్యాయం ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని ప్రకటించిన ఉద్యమ ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజి నారాయణరావు ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కాళోజి నారాయణరావు ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పేర్కొన్నారు. కాళోజి నారాయణరావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని పేర్కొన్నారు. తన మరణం అనంతరం తన పార్థీవ దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజ్ కి ఇవ్వడం వారి ఉన్నత గుణానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్రప్రసాద్ సకరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి సుంకు చంద్రకళ పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో ప్రగతి కన్పించాలే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంపై అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లక్ష్యాన్ని పూర్తి చేయని తహసిల్దారులకు చార్జెస్ ఫ్రేమ్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆరు నెలలు గడిచినా దరఖాస్తుల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని, అవసరమైతే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శనివారం నాటికి పూర్తిచేయాలని, రేయింబవళ్లు పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. దరఖాస్తులు పరిష్కారంపై ప్రభుత్వం చాలా ఫోకస్ చేస్తున్నదని, ప్రతి వారం సిసిఎల్ఏ సమీక్ష నిర్వహిస్తున్నారని జాప్యం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సమావేశంలో పూర్తి చేస్తామని చెపుతున్నారు కానీ ఇంకా పెండింగ్ ఉన్నాయని కారణాలు చెప్పొద్దని అన్నారు. దరఖాస్తు తిరస్కరించిన సందర్భంగా కారణాలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు బిక్ష కాదు...మా హక్కు

**- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదని అది మన హక్కు అని బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ , రాజకీయ రంగాల్లో కల్పించాలని ఒకరోజు దీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ వెనుకబడినారని, రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం లేదన్నారు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవని ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదని, బీసీలకు రిజర్వేషన్ సాధించాలంటే అన్ని రాజకీయ పార్టీలు, బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా పోరాడవలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. రానున్న రోజుల్లో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ రిజర్వేషన్లు సాధించేంత వరకు ముక్క వోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీల కోసం ఎవరు మద్దతిచ్చిన వారి మద్దతు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కో సం యుద్ధం చేయాల్సిన పరిస్థి తులు ఏర్పడినవని, 42శాతం రిజర్వేషన్‌ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తో పాటు బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి కో కన్వీనర్లు బర్ల గట్టయ్య పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, అమృత అశోక్ కురుమ, ఆర్గినేటర్ శేఖర్ నాని, బీసీ జేఏసీ మహిళా చైర్మెన్ మేకల రజిత, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్, బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, జేఏసీ మహిళ నాయ కులు పుట్టపాక పుష్ప, ఓరుగంటి లక్ష్మి, చింతల లత, బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు బీమానా ధుని సత్యనారాయణ, కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధా కర్, గౌడ సంఘం జిల్లా నాయ కులు తాటి అశోక్ గౌడ్, ముంజల రవీందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు నారగోని ఎల్లస్వామి, ఎంజల రమేష్, బాలాగోని రమేష్, కంచు రాజేందర్, మాధవాచారి తదితరులు పాల్గొనగా బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు కౌటం రవి పటేల్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ముద్దమల్ల భార్గవ్ ,బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగల రాజేందర్,బీజేపీ పట్టణ అధ్యక్షులు గీసా సంపత్, జేఏసీ యూత్ నాయకులు పూర్ణ యాదవ్, రేగళ్ల వంశీ, కాల్లోజు దిలీప్, గుజ్జెటి రమేష్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసిన చింతపల్లి పోలీసులు



**చింతపల్లి, నవంబర్ 13 ( నినాదం)** గత కొంత కాలంగా జిల్లా లో మేకలు, గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను స్థానిక పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకోవడం పట్ల ఏస్పీ మౌనిక చింతపల్లి పోలీసులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె దొంగతనానికి పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా వివరాలు వెల్లడించారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడానికి జిల్లా ఎస్ పి. శరత్చంద్ర ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున సుమారు 04.00 గంటల ప్రాంతంలో చింతపల్లి పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో మేకల దొంగల ముఠా ప్రయాణిస్తున్న ఒక కారును గుర్తించారని ఆమె తెలిపారు.ఒక స్కార్పియో కారు ఎ పి 37బి జెడ్ 5666 నెంబర్ గల వాహనం తప్పించుకోవడానికి ప్రయత్నించగా వెంటనే చింతపల్లి పోలీసులు అట్టి వాహనాన్ని స్వాధీన పరుచుకుని అందులో ఉన్న ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలను విచారించినట్లు అవి తెలిపారు. పట్టుబడిన ఐదుగురి వద్ద తమ వద్ద ఉన్న ఉన్న ఫింగర్ ప్రింట్ స్కానర్ తో చెక్ చేయగా వారిపై గతంలో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలిందని ఆమె వెల్లడించారు.వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు అమ్మలూరి విజయ ప్రసాద్ , దాసర్ల వినోద్ కుమార్ , గుంజ కార్తీక్ అలియాస్ చిన్న , సంపంగి శారద , అమ్మలూరి నందిని అలియాస్ బేబీ లని గుర్తించామని ఆమె తెలిపారు.వీరి పైన గతంలో నల్గొండ రూరల్ పిఎస్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పిఎస్ లలో మేకల దొంగతనాల నేరాలలో నిందితులుగా ఉన్నారని ఆమె వివరించారు. వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చనా గాని ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారని,అనుకున్న ప్రకారంగా వీరికీ పరిచయం ఉన్న వారందరూ కలిసి గ్యాంగ్ లుగా ఏర్పడి ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో ఖరీదైన కార్లలో వచ్చి మేకలను కార్లలో వేసుకొని మేకల దొంగతనాలకు పాల్పడు తుంటారని ఆమె తెలిపారు. పట్టుబ డిన నేరస్థుల వివరాలను ఆమె వెల్లడించారు. అమ్ములూరి విజయ్ ,దాసర్ల వినోద్ కుమార్, అలియాస్ కోటి ,గుంజ కార్తీక్ ,సంపంగి శారద, అమ్ములూరి నందిని అలియాస్ బేబీ ,సంపంగి వెంకటేష్ , శబరీష్, లు ఉన్నారని ఆమె తెలిపారు. దొంగల ముఠాలోని ఇద్దరు సభ్యులు సంపంగి వెంకటేష్ శబరిష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**-ఖానాపురం ఏఈ మంగమ్మ**



**ఖానాపురం, నవంబర్ 13 ( నినాదం) :** నర్సంపేట రూరల్ సబ్ డివిజన్ పరిధిలో శుక్రవారం 14న విద్యుత్ వినియోగదారుల సదస్సు లక్నేపల్లి రైతు వేదిక, సమయం. ఉ గం. 10-30 ని.ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు నిర్వహించనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ ఖానాపురం ఏఈ మంగమ్మ తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ విద్యుత్ పునరుద్దరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్పు, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు , ఎక్కువ బిల్లులు రావడం, కేటగిరీ మార్పు , సర్వీస్ రద్దు వంటి సేవలపై అధికారుల దృష్టికి తీసుకురావచ్చునన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు ఈసదస్సును వినియోగిం చుకోవాలని కోరారు.

# రేపు ఎన్‌టీపీసికి జాతీయ కమీషన్ సభ్యుల రాక



**మహాముత్తారం, నవంబర్ 13(నినాదం):** ఈనెల15,16న గోదావరిఖని(ఎన్ టి పి సి)లో నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన, జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, 17న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, బక్కి వెంకటయ్య పర్యటించనున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు గురువారం మహాముత్తారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పీక కిరణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి, ఈనెల,15 ,16న ఢిల్లీ నుండి నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్, కిషోర్ మక్వాన. ముగ్గురు సభ్యులు, వివిధ కార్యక్రమంలో పాల్గొన నిమిత్తం వస్తున్నాట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 17న పెద్దపల్లి జిల్లా పర్యటనకు నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు మరో ముగ్గురు సభ్యులు ఎన్టిపిసి జ్యోతిభవన్లో బస చేసే అవకాశం ఉందని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు మరో ఐదు గురు సభ్యులు కూడా పెద్దపెల్లి జిల్లా పర్యటనకు వస్తున్నట్లు తెలి పారు, 17న మంథని గురుకుల సందర్శిస్తారని, అనంతరం రామ గుండం మండలంలోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో లెదర్ ఇండస్ట్రీ స్థలాన్ని కూడా పరిశీలించనున్నట్లు తెలిపారు, ఈ అవకాశాన్ని జిల్లాలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా దళితులు ఆదివాసులు గిరిజనలు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు. విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు లింగ మళ్ళ సదవలి రావ్, ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్, కార్యదర్శి రెవెల్లి లక్ష్మణ్,జనరల్ సెక్రటరీ వేల్పుల రావణ్ పాల్గొన్నారు.

## వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించాలి

**-జిల్లా సంక్షేమ అధికారిని కే.సుధారాణి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని జిల్లా సంక్షేమ అధికారిని కే. సుధారాణి అన్నారు.గురువారం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో వృద్ధుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కే. సుధారాణి మాట్లాడుతూ వృద్ధుల హక్కులు, పోషణ, రక్షణ, ఆరోగ్యం, కనీస అవసరాల గురించి వివరంగా వివరిస్తూ వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 15న పాలిటెక్నిక్ కాలేజీ నుండి బాలుర కాలేజీ, వనపర్తి వరకు హక్కుల అవగాహన ర్యాలీ నిర్వహిస్తారన్నారు. నవంబర్ 17న జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన వృద్ధుల హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు జరుగుతుందని చెప్పారు. నవంబర్ 18న ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో గ్రామ వృద్ధుల హక్కుల చట్టంపై అవగాహన సదస్సులు, నవంబర్ 19న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు ఎం.ఏ. సత్తార్, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, ఆర్డిఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సిడిపిఓలు లక్ష్మమ్మ, అజీరా బేగం, బాలేశ్వరి, సూపర్వైజర్లు, జిల్లా వ్యాప్తంగా వృద్ధులు పాల్గొన్నారు

## పీఆర్వోలు ప్రజలకు పోలీసులను కలిపే వంతెనలు కావాలి

**-ఎస్పీ రావుల గిరిధర్ సూచన**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం)** పీఆర్వోలు ప్రజలకు పోలీసులను కలిపే వంతెనలు కావాలని, పోలీసుల ప్రతిభ సమాచారం సమయానికి సమర్థవంతంగా చేరవేయడం మీ శక్తి అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. హైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్ లో మూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్.రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చినందుకు రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిఆర్వో రాజా గౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పీఆర్వోలు ప్రతి సంఘటనలో పోలీసుశాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యత అని, మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని అన్నారు. సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని, ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం అని ఎస్పీ అన్నారు

## పలు వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం)** వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటసాగర్ నూతన గృహ ప్రవేశ వేడుకల్లో గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తి మండలం చిమనగుంట పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భగవంతు, భాగ్యలక్ష్మి కుమారుడు శ్రీరామ్ హర్షిని వివాహానికి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, విష్ణు సాగర్, మురళి సాగర్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, ఆరిఫ్, ధర్మశాస్త్రి రామకృష్ణ, రాజేశ్వర్ రెడ్డి, బాలయ్య, విష్ణు, సత్యనారాయణ చారి, అంజి, రమేష్ నాయక్, కేశవులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## వరి కోతల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం)** వరి కోతల్లో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ప్రభాకర్ రెడ్డి సూచించారు. పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. వరి కోత మిషన్ల ద్వారా పంటను కోస్తున్న సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ధాన్యం కోసేటప్పుడు తాట్వాళ్ళు వేసి కోతలు కోయాలని, ధాన్యాన్ని ఎండబెట్టి తేమ శాతం 14 కంటే మించకుండా చూడాలని కోరారు. దాన్యంలో మట్టి పెడ్డలు, దుమ్ము లేకుండా చూసుకొని తూర్పార బట్టాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని బాగా ఆరిన తర్వాత దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలని, అప్పుడే సరైన సమయంలో కొనుగోలు జరుగుతాయని చెప్పారు. పంటలు వేసే సమయంలో కానీ కోతల సమయంలో కానీ వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటలు సాగు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మదన్మోహన్, రైతులు పాల్గొన్నారు

## ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**నూతనకల్ నవంబర్ 13 నినాదం :** కళాకాసుల కోసం కాదు,ప్రజలందరి కోసం అని నినాదించి,పీడిత ప్రజలను చైతన్యవంతం చేసేది ప్రజానాట్యమండలి అని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలేపాక శ్రీను అన్నారు.గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.డిసెంబర్ 4,5 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ దగ్గర జిల్లా మహాసభలు ఉంటాయన్నారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ కళ కళ కోసం కాదని.. కళ ప్రజల కోసమని కార్మిక,కర్షక,విద్యార్థి, యువజన,మహిళ ఉద్యమాలకు వెన్నంటి పాలకవర్గ విధానాలను ప్రజలకు వివరించే కళా సంపద ప్రజానాట్యమండలి అనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీను,తిరుమలేష్,రమేష్,రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజిని స్ఫూర్తిగా స్ఫూర్తిగా తీసుకోవాలి

**మిర్యాలగూడ నవంబర్ 13 (నినాదం ) :** తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం, తెలుగు భాషా బలోపేతం కోసం కాళోజి నారాయణరావు చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సామాజిక వేత్త డాక్టర్ రాజు, మరో గ్రంధాలయం ఉద్యమ కర్త కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చెగొండి మురళి యాదవ్ లు అన్నారు. గురువారం కాళోజి నారాయణ రావ్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంధాలయం లో అయన చిత్రపటానికి పూలదండ వేసి మాట్లాడారు. ఆంధ్రుల పాలనలో తెలంగాణకు జరుగుతున్న నష్టాలను పాటల రూపంలో రాసి ప్రజలను చైతన్యపరిచారు. తెలుగు భాషా పరిరక్షణ కోసం అనేక గ్రంధాలను రాసి అవహగాహన కల్పించారు. అయన ఆశయం సాధన కోసం యువత కృషి చేయాలనీ కోరారు. కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సుధాకర్,లవన్, క్రాంతి, వెంకటేష్, నాగార్జున, అఖిల్, రాంబాబు, సూర్య, నాగరాజు, పవన్, మధు, విజయలక్ష్మి, మమత, గాయత్రి, చందన, సునీత తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**ఎల్కతుర్తి.నవంబర్13(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి తహసీలార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్ ప్రసాదరావును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల రిపోర్టు ను కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీలార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.

## జాగృతి జనం బాటను జయప్రదం చేయండి

**- డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** ఈ నెల 23,24 న వనపర్తి జిల్లాలో జనం బాట ద్వారా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాబోతున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ కోరారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో పాలనా గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికలే ఇంపార్టెంట్ అన్నట్టుగా జూబ్లీహిల్స్ కే పరిమితం అయ్యిందని విమర్శించారు. ప్రతిపక్షం కూడా అదే తంతు కొనసాగిస్తుంటే జాగృతి సంస్థ ఒక్కటే కవిత నాయకత్వంలో ప్రతి పక్ష పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జాగృతికి రాజకీయ ప్రాతినిధ్యం లేకపోయినా ప్రజా ప్రతినిధ్యం వహిస్తున్న సంస్థ జాగృతి అని అన్నారు.నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గావినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కవిత జిల్లాల్లో ఉన్న అనేక సమస్యలను అడ్రెస్స్ చేస్తారని, ప్రాజెక్ట్ సందర్శించి ప్రజా సమస్యల సాధన దిశగా కవిత పర్యటన ఉంటుందని అన్నారు. అనంతరం గోడ పత్రికను విడుదల చేశారు.జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు వెంకట రమణ మూర్తి, జాగృతి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 23న పాలమూరులో బీసీల రణభేరి బహిరంగ సభ



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం):** బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 23న పాలమూరు జిల్లా కేంద్రంలో బీసీల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. గురు వారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలం గాణ ప్రభుత్వం ఆమోదించిన బిల్లును వచ్చే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు.బీసీ ప్రధానిగా ఉండి బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర అని మండిపడ్డారు.నామినేటెడ్ పదవులను జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయించాలని,పాలమూరు జిల్లాకు పండుగ సాయన్న పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.వేలాది మందితో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అద్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, ఆస్కని రమేష్, కురుమూర్తి, హరీష్, సందీప్ పాల్గొన్నారు

## మత సామరస్యాన్ని చాటుకున్న షకీల్



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 13( నినాదం):** సూర్యాపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ షకీల్ తన మత సామరస్యాన్ని చాటుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 20వ వార్డు జమ్మిగడ్డ గురుస్వామి అరిగే శ్రీను ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులపాటు దీక్షను కొనసాగిస్తున్న స్వాములకు కఠిన నియమాల లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉందని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# ప్రధానమంత్రి ఉజ్వల పథకం క్రింద లబ్ధిదారుల ఎంపికపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(నినాదం):** ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద ఎల్ పి జి గ్యాస్ లబ్ధిదారుల ఎంపికపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి ప్రధానమంత్రి ఉజ్వల పథకంపై పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, రవాణా, వ్యవసాయ, మత్స్య శాఖల అధికారులు, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద పేద వారికి ఉచితంగా ఎల్. పి. జి. గ్యాస్ సిలిండర్లు అందిస్తుందని, అర్హులైన వారిని గుర్తించడంలో సంబంధిత శాఖల అధికారులు విస్తృతంగా అవగాహన పరచాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యుల ద్వారా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఉజ్వల సిలిండర్ అనర్హుల చేతిలో ఉంటే సమగ్ర విచారణ జరిపి తొలగించాలని, ఆదాయం, భూ విస్తీర్ణం, వాహనాలు కలిగిన యజమానుల వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, తహసిల్దార్లు, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ కార్యక్రమం



**కాగజ్ నగర్, నినాదం నవంబర్ 13:** కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల భౌతిక శాస్త్రం గణిత శాస్త్ర ఉపాధ్యాయుల కోసం డిజిటల్ లెర్నింగ్‌అనే అంశంపై మూడు రోజుల డివిజనల్ స్థాయి శిక్షణా కార్యక్ర మం ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా కాగజ్ నగర్ మండల విద్యా శాఖ అధికారి వాసాల ప్రభాకర్ వ్యవహరించారు. ఎకౌంట్స్ అండ్ ఫైనాన్స్ ఆఫీ సర్ శ్రీ జాడి దేవాజ్జి పాల్గొని రాష్ట్ర ప్రభు త్వం పాఠశాలలకు అందజేస్తున్న డిజిటల్ పరికరాల వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. హనుమంతరావు మాట్లాడుతూ డిజిటల్ లెర్నింగ్ విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంచు తుందని, పాఠశాల బోధనలో సరికొత్త మార్గాలను అవలంబించేందుకు ఉపాధ్యాయులు ముందుం డాలని సూచించారు. కోర్స్ డైరెక్టర్ శ్రీ వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో అమలు చేసి విద్యార్థులలో డిజిటల్ లెర్నింగ్ పై ఆసక్తిని పెంపొందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుండి మొత్తం 110 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

**బీసీల దీక్ష కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం):** బీ.సీ.లకు రాజ్యంగబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆపేదిలేదని జిల్లా బీ.సీ జే.ఏ.సీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. గురువారం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కోసం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ అధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష మాట్లాడుతూ రాష్ట్ర జే.ఏ.సీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాకేంద్రంలో బీ.సీ ధర్మపోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించామని, గతంలో సైతం బీసీ బంద్, మౌనదీక్ష తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎలాగైతే పోరాటం చేశారో..అదే పద్దతిలో రిజర్వేషన్ల కోసం బీసీలందరూ ఐక్యంగా పోరాడుతామన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతోమంది యువకులు ప్రాణాలు త్యాగాలు చేశారు. నేడు బీ.సీ రిజర్వేషన్లు కోసం అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం బీసీలను డిమాండ్స్‌ను గుర్తించి స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మెన్ ఎన్.శంకర్,వైస్ చైర్మెన్ కొండి సతీష్, చిలారపు పర్వతాలు, ఆకుల వివేకపటేల్,ఎస్.స్వప్న, ఎస్.కొమరయ్య,ఎన్.రాజేందర్, కే. నవీన్ యాదవ్,డి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),**
**ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(నినాదం) :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామపంచాయతీ తేలిగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ, తరగతి గదులు, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎ.ఐ. పద్ధతిలో విద్యార్థులకు బోధించడం ద్వారా పఠన సామర్థ్యం పెంపొందు తుందని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్

**ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి**
**ఆల్ఫోర్స్‌లో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు**



**సుల్తానాబాద్ నవంబర్ 13(నినాదం):** నిష్ణాతులైన అధ్యాపకులచే అత్యున్నత బోధన ద్వారా బాలల భవిష్యత్తుకు బడిలోనే బీజాలు ఏ ర్పడతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత న రేందర్ రెడ్డి స్పష్టం చేశారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం సుల్తానాబాద్ లో ని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బాలల దినో త్సవ వేడుకలను అంగరంగ వైభవంగా విద్యార్థు లచే నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత న రేందర్ రెడ్డి, మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, మంచి క్రమశిక్షణతో ఉన్న తమైన చదువులు చదువుకొని తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు గురువులకు పేరు ప్ర ఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనం తరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. నెహ్రూ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల భూమిని కబ్జా చేస్తే ఊరుకోం

**మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు**
**అమరవేణి నర్సాగౌడ్**




**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 13 (నినాదం) :** గౌడ కులస్తుల భూమిని ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ...జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని బొమ్మేన గ్రామంలో సర్వే నెంబర్ 59 లో 1984 లో అప్పటి సీఎం నందమూరి తారక రామారావు గౌడ కులస్తులకు ఐదు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటీ నుంచి గౌడ కులస్తులు ఆ భూమిలో తాటి ,ఈత చెట్లను పెట్టుకోని కులవృత్తిని నిర్వహిస్తున్నామన్నారు. ఆ భూమిని వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ కమిటీ పేరిట కోన్ రెడ్డి లింగారెడ్డి, పిడుగు ఎల్లారెడ్డి, పిసుగు అశోక్ రెడ్డి లు కబ్జా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక మండల తాహసిల్దార్,స్థానిక పోలీస్ స్టేషన్లో ,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. దీన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ లు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. గౌడ కులస్తుల భూమిని కబ్జా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. ఇలాంటి కబ్జాలపైన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా మోకు దెబ్బ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇందులో గౌడ నాయకులు పడాల రాజేందర్ గౌడ్, తీగల వెంకట్, కొండ బాలా , యాగళ్ల దశ గౌడ్, కీసర శ్రీనివాస్ గౌడ్, ముంజ లక్ష్మయ్య, మామిడిపల్లి రామకృష్ణ, లక్ష్మీనారాయణ, ముంజ రామ గౌడ్, తదితరులు ఉన్నారు.

# భవిత సెంటర్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్13(నినాదం) :** భవిత సెంటర్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవితా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా నిర్మించిన భవిత సెంటర్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిత సెంటర్ కు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పక్కన ఉన్న రేకుల షెడ్డు కూడా వినియోగించుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాధికారి సురేందర్ కుమార్, ఐ.ఈ.ఆర్.పి సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**




**మిర్యాలగూడ నవంబర్ 13( నినాదం):** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నందు గల (ఎంజేపీ టీబీసీఆర్) గురుకుల పాఠ శాల, కళాశాల దామర్చర్ల నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి పాఠశాల వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరకంగానే కాకుండా మానసికంగా బలంగా ఉండేందుకు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తెలంగాణలో విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు అందరూ ధృడ సంకల్పంతో మంచిగా చదువుకొని కుటుంబాలకు, మిర్యాలగూడకు పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో గురుకుల విద్యార్థులు ఎవరైతే రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధిస్తారో వారికి లక్ష రూపాయల డొనేషన్ అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీసీ రీజినల్ కో ఆర్డినేటర్ స్వప్న, ఎల్. బాలునాయక్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ

**భూమిపూజ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి,(ఖానాపూర్) నవంబర్13.(నినాదం):** ఖానాపూర్ మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు కార్యాలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కార్యాలయ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి, నిర్ణిత గడువులోగా పనులు పూర్తి చేసి, ప్రజలకు సేవలు అందించడానికి కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని అన్నారు. నూతన కార్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యేలోపు అధికారులు విధులు నిర్వహించడానికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ సుజాత, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఈఈ పిఆర్ చందు జాదవ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ప్రవర్తించిన తీరు సరైనది కాదు

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి**




**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 13.(నినాదం):** జిల్లా కేంద్రంలో ఫోక్సో నిందితుడిని సరెండర్ చేసే నేపథ్యంలో పోలీసులు న్యాయవాదులపై చేసిన దాడి సరికాదంటూ.. నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ మల్లారెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడారు. ఫోక్సో చట్టంలో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తిని 50 రోజుల పాటు పట్టుకోలేని, పోలీసులు న్యాయవాది సమక్షంలో లొంగుబాటుకు సిద్ధమైతే న్యాయవాదిపై స్థానిక పోలీసులు దురుసుగా ప్రవర్తించారన్నారు. చట్టాలను అనుసరించవలసిన పోలీసులే రోడ్డుపై అందరూ చూస్తుండగా.. న్యాయవాదీ, ఆయన కారుపై దాడి చేశారన్నారు. పోలీసులు అంటే మాకు గౌరవమని, వారు లీగల్ గా నిందితున్ని అరెస్టు చేసుకోవాలన్నారు. కాని న్యాయవాదిపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. అంతేకాకుండా న్యాయవాది కారును తీసుకెళ్లారని చెప్పారు. దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. ఈ ఘటనను ఖమ్మం న్యాయవాదుల సంఘం వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజశేఖర్, నరేందర్, రామచంద్ర రెడ్డి, నర్సారెడ్డి, అసిఫ్, ఖాజా, మధుకర్, గంగాధర్, సాయి, దిలీప్ రెడ్డి, రత్నం, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెకాపరుల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 13 (నినాదం) :** గొర్రెకాపరుల సమస్యలు పరిష్కారం, విద్యుత్‌శాఖ నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 17న పెద్దపల్లి కలెక్టర్ వద్ద చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం గొర్రెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో గొర్రెలు, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్‌ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్‌శాఖ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదాల్లో గొర్రెల కాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలన్నారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణం సహాయం అందించాలి. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణంకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కేవీ ట్రాన్స్ఫార్మర్ను వెంటనే తొలగించాలనే పలు డిమాండ్‌తో ఈనెల 17న సోమవారం రోజున పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గొర్రెకాపురులు, యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి మేకల నర్సయ్య, జిల్లానాయకులు దారం రాజుయాదవ్, బత్తుల లింగంయాదవ్, మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ మార్చ్ నిర్వహణ.. అదనపు కలెక్టర్ డి.వేణు




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 13 (నినాదం) :** నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చేపట్టిన వేడుకల పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా 763 గ్రామాలలో యూనిటీ మార్చ్ నిర్వహిస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనిటీ మార్చ్ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,ఎంపీ, ప్రజాప్రతి నిధులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జిల్లాలోని అన్ని కళాశాలలకు యూనిటీ మార్చి పై సమాచారం అందించి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. జిల్లాలోని వివిధ విద్యా సంస్థల్లో ఉన్న స్కౌట్, ఎన్.సి.సి బృందాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, నవంబర్ 15న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల నుంచి జూనియర్ కళాశాల వరకు యూనిటీ మార్చి నిర్వహించడం జరుగుతుందని ,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, అనంతరం అదనపు కలెక్టర్ యూనిటీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారులు సురేష్,వెంకట్ రాంబాబు,కళాశాల ప్రిన్సిపల్స్ రవీందర్ రెడ్డి, నీతా రెడ్డి, సీఐ.ప్రవీణ్ కుమార్, పీటీలు ఎన్ సి సి.అధికారి ధ్రువ కుమార్, సంబంధిత అధికారులు, పాత్రికేయులు , తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు ముగ్గురు నిందితులకు జైలు శిక్ష

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ముగ్గురు నిందితులకు 10, 6, 5 రోజుల జైలు శిక్ష**
**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపీఎస్**

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 13(నినాదం) :** నిర్మల్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ముగ్గురు నిందితులకు 10, 6, 5 రోజుల జైలు శిక్షలు విధించబడ్డాయి. దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొట్ల గ్రామానికి చెందిన పి. భీమన్న కు 10 రోజుల జైలు శిక్ష, నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెస్రం మనోహర్ కు 6 రోజుల జైలు శిక్ష, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుస్లీ గ్రామానికి చెందిన కండెల రాజేశ్వర్ కు 5 రోజుల జైలు శిక్ష విధించబడ్డాయి. వీళ్ళంతా మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. గురువారం విచారణలో రెండవ తరగతి ప్రత్యేక న్యాయమూర్తి నర్సయ్య , మోటార్ వాహనాల చట్టం ప్రకారం ముగ్గురు నిందితులకు జైలు శిక్షలు విధించారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు. తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వ్యక్తులపై నిరంతరంగా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.



# శభాష్.. రేగొండ పోలీస్
# సక్సెస్ సివిల్ టాస్కు ఫోర్స్

**రేషన్ అక్రమార్కులపై క్రిమినల్ కేసులు**
**ఖాకీల చర్యలపై సర్వత్రా ప్రశంసలు**
**బుద్దారం, రాజులే అసలు దారులు**
**వారిని సైతం పట్టుకోవాలంటూ డిమాండ్**
**'పీడీ' ప్రయోగించాలంటున్న సామాజిక వాదులు**

**ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 13(నినాదం):** సాధారణంగా పిడిఎస్ రైస్ పట్టివేతల సందర్భాల్లో పోలీసులు తమ పని కాదుకదా అన్నట్లు వ్యవహరిస్తారు.పట్టుబడ్డది ఎంత క్వాంటిటీ అయినా లైట్ తీసుకుని 6 ఏ కేసు నమోదుచేసి చేతులుదులుపుకుంటారు. ఆపై ఓ నోటీసు తీసుకుని నిందితులు అత్తారింటి వలె వెళ్లిపోతారు. మళ్లీ యధావిధిగా దందా మొదలెడతారు. కానీ జయశంకర్ భూపాలపల్లి, రేగొండ పోలీసులు దీనికి భిన్నంగా వ్యవహరించారు. నాలుగు రోజుల క్రితం సివిల్ సప్లై స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం తమకు పట్టుబడ్డ సుమారు 100 క్వింటాళ్ల బియ్యాన్ని వాహనాలతో సహా వీరికి అప్పగించారు. తామెలాగో పట్టుకోలేకపోయాం, పట్టుకున్న టాస్క్ ఫోర్స్ శ్రమకైనా రెస్పెక్ట్ ఇద్దామనుకున్నారో ఏమోగాని సదరు నిందితులైన కక్కెర్ల సంపత్,చుక్కపల్లి ఉప్పలయ్య,మేడిమల్లి దేవేందర్ మొదలగు ఓనర్లు,చుక్క రాజు, ఓనర్ కం డ్రైవర్ బొజ్జం భానుచందర్,శ్రీధార విజయ్, కట్ట శ్రీను అను డ్రైవర్లపై 318(4), రెడ్ విత్ 3(5), బిఎన్ఎస్ 7(C) మొదలగు బలమైన సెక్షన్లకింద క్రిమినల్ కేసులు నమోదుచేసారు.

**బుద్దారం,రాజులపైనే దృష్టిపెట్టాలి...**

ఇంతవరకు బాగానే ఉన్నా స్థానికంగా ఓ డిమాండ్ బలంగా వినిపిస్తోంది. చిట్యాల మండల వ్యాప్తంగా సాగుతున్న ఈ దందా అసలు సూత్రదారులు,పాత్రధారులైన బుద్దారం,రాజులపై పీడీ యాక్టు వంటి కఠిన చర్యలు చేపట్టాలని,అప్పుడె దీని పూర్తి కట్టడి సాధ్యపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదేవిధంగా పట్టుబడిన పై వ్యక్తులకు చెందిన ఫోన్ల కాల్ డాటా తీసినా వారివెనకున్న అసలు మాఫియా దారులు బయటపడే అవకాశాలు లేకపోలేదు.

# ఆడేద్దాం.. గెలిచేద్దాం

**ఎస్.ఆర్.కె.టిలో ఉత్సాహంగా ఇంటర్ హౌస్ గేమ్స్**

**చైతన్యం నింపేలా.. ఆలోచింపజేసేలా..**
**మెదడుకు మేత.. మనో వికాసానికి ఊత**
**నేడు పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలకు ఏర్పాట్లు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్13(నినాదం):** మెద డుకు మేత పెట్టేలా... మనో వికాసానికి ఊతమిచ్చేలా విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ.. వారిలో స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ.. రెట్టింపు ఆనందోత్సాహాల నడుమ కొత్తగూడెం మేదరబస్తీలోని ఎస్.ఆర్.కె.టి పాఠశాలలో ఆటల పోటీలు ఎంతో సంబురంగా సాగుతున్నాయి. రెండు రోజుల పాటు స్కూల్లో ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రాజు, హథిరామ్ ముందుగా ఒలింపిక్ జ్యోతిని వెలిగించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు ఖో - ఖో, కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్ వంటి గేమ్స్ తో పాటు ప్రీ ప్రైమరీ, ప్రైమరీ చిన్నారులకు ఫన్ గేమ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్స్ మాట్లాడుతూ.. చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడంతో పాటుగా వారిలో పోటీతత్వం పెంచి మంచి నైపుణ్యాలు పునికిపుచ్చుకునేలా తయారుచేయడమే లక్ష్యంగా ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారుల్లో చిన్ననాటి నుండే క్రీడల పట్ల మక్కువ పెంపొందించుకోవాలని, సెల్‌ఫోన్, ఆన్‌లైన్ గేమ్స్, టీవీలకు బానిసలు కాకుండా ప్రతి ఒక్క పిల్లలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచే ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కాగా నేడు పాఠశాలలో ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానోత్సవంతో పాటు చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. అందుకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కె.టి స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణ, వైస్ ప్రిన్సిపాల్ సాల్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఇది ప్రజా ప్రభుత్వం- ప్రజలకే అంకితం: బట్టి విక్రమార్క**

**గందసిరిలో కాకతీయుల నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో బట్టి**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 13(నినాదం):** మధిర నియోజక వర్గం ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో కాకతీయుల నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేశామని, ప్రజలకే జవాబుదారీగా ఉంటామని అన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు తాము లేకపోతే కరెంటే ఉండదని, రాష్ట్రంఅంధకారమవుతుందని భయపెట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎంత విద్యుత్తు డిమాండ్ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేసే వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పిందని తెలిపారు. ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి చేసి రైతులకు ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించే పథకాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.

**ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు గృహసౌభాగ్యం.....**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. పీపుల్స్ పాదయాత్ర సందర్భంగా ముదిగొండ మండలానికి చెందిన ప్రియాంక అనే బాలిక తనకు ఇల్లు కావాలని చెప్పిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమెకు ఇల్లు కేటాయించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 చొప్పున మొత్తం నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు.

**విద్యారంగానికి భారీ పెట్టుబడులు....**

విద్యారంగాన్ని బలోపేతం చేయడానికే ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల్లో 2,500 కోట్ల పెట్టుబడితో పాఠశాలలు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు.

**ఉద్యోగాలు, ఉపాధి సృష్టిపై దృష్టి**

రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. గత పాలకులు పది సంవత్సరాల పాటు గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందజేశామని వివరించారు.

**మహిళల ఆర్థిక బలానికి వడ్డీ లేని రుణాలు....**

మహిళలందరూ ఆత్మగౌరవంతో బతకాలని, వడ్డీ లేని రుణాలుఅందిస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ మహిళా క్రాంతి పథకాన్ని పునరుద్ధరించి మహిళలకు వ్యాపారావకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.మధిర నియోజకవర్గంలో 60 వేల మహిళా సభ్యులతో ఉన్న ఇందిరా మహిళా డెయిరీ దేశానికి తలమానికంగా నిలవబోతోందని, ప్రతి మహిళకు రెండు గేదెలు పంపిణీ చేసి ప్రతిష్ఠాత్మక డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.



**రేషన్ కార్డులు, ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ....**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. రాష్ట్రంలోని 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, బహిరంగ మార్కెట్లో 55 రూపాయలకు లభించే బియ్యం ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున అందిస్తున్నామని వివరించారు.

**రైతుల సంక్షేమం ప్రధాన లక్ష్యం...**

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని చెప్పారు.

ఎక్కడ ఉన్నా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సేవలో కొనసాగుతానని తెలిపారు.

# ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

**దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన**



ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్‌తో ఈ ఈవెంట్‌ను రాజమౌళి బృందం ప్లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్‌ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు. పోలీసు శాఖ విధించిన ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తాము కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు రాజమౌళి తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్ద వారికి ఈ ఈవెంట్‌లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. వారంతా జియో హాట్ స్టార్‌లో చూసి ఆనందించవచ్చని చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ మెయిన్ గెట్‌ను నవంబర్ 15వ తేదీ మూసి వేస్తున్నారని, దానికి ముందు, దాని తర్వాత ఉన్న మార్గాల ద్వారా ఈవెంట్‌కు ఆహ్వానితులు రావాల్సి ఉంటుందని, వీలైనంత ముందుగా వస్తే మంచిదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు క్రమశిక్షణతో మెలగకపోతే కార్యక్రమం రద్దు అయ్యే ఛాన్స్ కూడా ఉందని రాజమౌళి పరోక్షంగా హెచ్చరించారు. సో... మహేశ్ బాబు అభిమానులు, సినిమాను ప్రేమించే వారు ఏ రీతిన ఈ కార్యక్రమంలో పాల్గొని, ఏ స్థాయిలో దీనిని విజయ వంతం చేస్తారో చూడాలి.

# నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

**ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల**

N NADAM CINEMA



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెఫరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆకాశంలో ఒక తార చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తుండగా.. శృతిహాసన్ కీలక పాత్రలో నటిస్తోంది. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ లాంటి లీడింగ్ బ్యానర్లపై తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



# ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.



# దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

**ద కేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్**

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787